K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-61/8, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
సంపుటి: 3 సంచిక: 199, పేజీలు - 09
మంగళవారం, అక్టోబర్ 17, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL 9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA



## తెలంగాణలో ఎన్నికల కళ

### - పార్టీల బలాలు.. బలహీనతలు ఏంటి?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి కావస్తోంది. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఇప్పుడు జరిగేవి మూడో దఫా అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్నాయి. 2014, 2018లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధించింది. ఈసారి జరగబోయే ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని సీఎం కేసీఆర్ పట్టుదలతో ఉన్నారు. ఇక కర్ణాటక విజయం సాధించిన కాంగ్రెస్ తెలంగాణలోనూ అదే ఫార్ములాతో గెలవాలని ఉవ్విళ్లూరు తోంది. మం వైపు కమలం పార్టీ బీజేపీ కూడా తెలంగాణలో పాగా వేసేందుకు విశ్వప్రయత్నం చేస్తోంది. ఈ మూడు ప్రధాన పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. మరి తెలంగాణలో ఓటర్లు ఎటు మొగ్గ చూపుతున్నారు. మూడు పార్టీల బలాబలాలు టు షేర్ వివరాలను ఒకసారి పరిశీలిద్దాం.

### 2014లో ఇలా

2014లో దేశంలోని 29వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఇప్పటి బీఆర్ఎస్, అప్పటి టీఆర్ఎస్ 119 స్థానలకుగాను 63 సీట్లు గెలుచుకుంది. సీఎం కేసీఆర్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత 2019లో ఎన్నికలు జరగాల్సి ఉండగా.. 2018లో ముందస్తు ఎన్నికలకు వెళ్లారు కేసీఆర్. అప్పుడు కూడా 119 స్థానలకుగాను 87 సీట్లు గెలుచుకుని మళ్లీ అధికారం చేజిక్కించుకున్నారు. 2018లో కాంగ్రెస్, టీడీపీ, తెలంగాణ జనసమితి, సీపీఐలు కలిసి ప్రజాకూటమిగా ఏర్పడినప్పటికీ 22 స్థానాలు మాత్రమే దక్కించుకున్నాయి. ఎంఐఎం ఏడు, ఇండిపెండెంట్లు రెండు, బీజేపీ ఒక సీటు మాత్రమే గెలుచుకుంది.

### ఓటింగ్ శాతంలా

2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ 46.87శాతం ఓట్లును సాధించింది. కాంగ్రెస్‌కు 19 సీట్లు వచ్చినా 28.43శాతం ఓట్లు మాత్రమే సాధించగలిగింది. బీజేపీకి 6.98 శాతం ఓట్లతో సరిపెట్టుకుంది. 2018 తర్వాత జరిగిన ఉపఎన్నికలు, లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ పుంజుకుంది. దుబ్బాక, హుజూరాబాద్‌లో బీజేపీ సభ్యులు గెలిచారు. మునుగోడులో బీఆర్ఎస్ గెలిచినాం బీజేపీ గట్టి పోటీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు తెలంగాణలో జరగబోతున్న ఎన్నికల్లో ఎవరి బలం ఎంత?




గెలిచేదెవరు.? అన్నది ఉత్కంఠగా మారింది. బీఆర్ఎస్ మ్యాజిక్ ఫిగర్ దాటుతుందా? కాంగ్రెస్ కర్నాటక ఫార్ములా తెలంగాణలో వర్కౌట్ అవుతుందా.? బీజేపీ తెలంగాణ పాగా వేయగలుగుతుందా.? ఇదేది అందరిలో ఉన్న ప్రశ్న.

### మూడు పార్టీల మధ్యే పోటీ

6లో ▶

## మోడీకి మణిపూర్ కంటే ఇజ్రాయెల్‌పై ఆసక్తి ఎందుకో.?

### - మిజోరంలో రాహుల్ సెటైర్లు

**మిజోరం (ప్రశ్న న్యూస్)** ఇజ్రాయెల్ పై హమాస్ దాడుల నేపథ్యంలో ఆ దేశానికి బేషరతుగా మద్దతు ప్రకటించిన కేంద్రం అనంతరం స్వదేశంలో విమర్శలతో కాస్త వెనక్కి తగ్గింది. పశ్చిమాసియాలో శాంతిని కోరుకుంటున్నామని, స్వతంత్ర పాలస్తీనాకు కట్టుబడి ఉన్నామని చెప్పి ఈ వ్యవహారాన్ని బ్యాలెన్స్ చేసేందుకు ప్రయత్నించింది. ఈ నేపథ్యంలో సోమవారం నాడు వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరిగే మిజోరంలో పర్యటించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రధాని మోడీని ఇదే అంశంపై టార్గెట్ చేశారు. ప్రధాని మోడీకి పొరుగున ఉన్న మరో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ లో అల్లర్లు జరుగుతుంటే దాని కంటే ఇజ్రాయెల్ ముఖ్యమైపోయిందని రాహుల్ గాంధీ విమర్శించారు. మణిపూర్ కంటే ఇజ్రాయెల్ పైనే ప్రధాని మోడీకి ప్రేమ ఎక్కువంటూ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. తద్వారా ఈశాన్య రాష్ట్రాల్లో స్థానిక సెంటిమెంట్ రెచ్చగొట్టేందుకు రాహుల్ ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ విషయంలో కేంద్రం స్పందన తర్వాత రాహుల్ తో పాటు పలువురు విపక్ష నేతలు విమర్శలు గుప్పించారు.ఓ పక్కన మణిపూర్ లో హింస ప్రజర్విల్లుతుంటే ప్రధాని మోడీకి మాత్రం ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధంపై ఆసక్తిగా ఉందని రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ఎన్నికల బరిలో ఉన్న మిజోరంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ



ఇజ్రాయెల్‌లో ఏమి జరుగుతుందనే దానిపై ప్రధానమంత్రి, కేంద్ర ప్రభుత్వానికి చాలా ఆసక్తి ఉందన్నారు. కానీ మణిపూర్‌లో ఏమి జరుగుతుందో దానిపై అస్సలు ఆసక్తి చూపకపోవడం తనకు ఆశ్చర్యంగా ఉందన్నారు. హింసతో అట్టుడుకుతున్న మణిపూర్ లో ప్రధాని మోడీ ఇప్పటిపరకూ పర్యటించకపోవడంపై కాంగ్రెస్ విమర్శలు చేస్తూనే ఉంది. రాహుల్ గాంధీ జూన్‌లో తన మణిపూర్ పర్యటనను కూడా ప్రస్తావిస్తూ.. తాను చూసిన వాటిని నమ్మలేకపోతున్నానని అన్నారు. మణిపూర్ ఆలోచనను బీజేపీ నాశనం చేసిందన్నారు. ఇది ఇకపై రాష్ట్రం కాదని, ఇప్పుడు రెండు రాష్ట్రాలని మెయిటీ, కుకీ తెగల మధ్య కొనసాగుతున్న సంఘర్షణను

6లో ▶

## ప్రాణం పోయిన సరే అది జరగనివ్వను



### - జనగామలో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు

- జనగామ సభలో కాంగ్రెస్ పై కేసీఆర్ ఫైర్
- ఆలోచించిన ఓటెయ్యాలని సూచించిన కేసీఆర్
- పల్లా రాజేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు

**జనగామ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం గులాబీ బాస్ కేసీఆరే స్వయంగా రంగంలోకి దిగారు. ఆదివారం హుస్నాబాద్‌లో నిర్వహించిన సభతో ఎన్నికల ప్రచారానికి శంఖారావం పూరించిన కేసీఆర్ సోమవారం జనగామలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. కాగా జనగామ టికెట్‌ను పెండింగ్‌లో ఉంచిన కేసీఆర్ చివరికి ఆ టికెట్‌ను పల్లా

6లో ▶

## విశాఖ నుంచి త్వరలోనే పాలన



- విశాఖలో పర్యటించిన సీఎం జగన్
- ఇన్ఫోసిస్ కార్యాలయం ప్రారంభం
- డిసెంబర్ లోపు పక్కా విశాఖకు వస్తానన్న సీఎం

6లో ▶



## ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి ఖాయం

- తెలంగాణలో అభివృద్ధి శూన్యం
- కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడింది
- జమ్మికుంట సభలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి రెండుసార్లు అధికారం ఇచ్చినా రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని కేంద్ర రక్షణ శాఖామంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శించారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రెండు సార్లు కేసీఆర్ సీఎంగా చేసినా అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో నిర్వహించిన బీజేపీ జనగర్జన బహిరంగ సభలో ఆయన మట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేవలం కేసీఆర్ ఒక్కరే పోరాటం చేయలేదని, భాజపా కూడా పోరాడిందని రాజ్‌నాథ్ అన్నారు. కాంగ్రెస్ తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యేక

6లో ▶

## మళ్లీ తెరపైకి అమరావతి అసైన్డ్ భూముల కేసు

- చంద్రబాబు, నారాయణకు చిక్కులు
- ఏపీ హైకోర్టులో సీఐడీ పటిషన్లు
- నవంబర్ 1కి విచారణ వాయిదా

6లో ▶



## హస్తమా.? భస్మాసురహస్తమా.?



- ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీ కాంగ్రెస్‌లో తీవ్ర పరిణామాలు
- రేవంత్ రెడ్డిపై సొంత పార్టీలోనే నోటుకు సీటు ఆరోపణలు
- ఇలాగైతే హస్తం కాస్త భస్మాసుర హస్తంగా మారే ప్రమాదం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఈసారి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల మునుపటి లెక్క కాదు ఇవి మాత్రం ఇంకో లెక్క అని చెప్తున్నాయి ప్రస్తుత రాజకీయ పరిస్థితులు. ఏ పార్టీకాపార్టీ తమదే విజయం అన్న ధీమాలో ఉన్నాయి. అందుకు తగ్గట్టుగానే వ్యూహాలతో దూసుకెళ్తున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్ది కష్టాల్లో కూరుకుపోతున్నట్టు కనిపిస్తోంది. ఆదివారం 55 మందితో కూడిన మొదటి జాబితా విడుదల చేయగా అభ్యర్థుల హర్షాతిరేకాల కంటే ఎక్కువగా అసంతృప్తుల శాపనార్థాలే వినిపించటం ఇప్పుడు హస్తం పార్టీకి పెద్ద తలనొప్పిగా మారింది. అయితే గెలుపు గుర్రాలను ఎంపిక చేసే ప్రక్రియలో చాలా మంది ఆశావాహులకు న్యాయం చేయలేకపోవటం ఇప్పుడు పార్టీకి

6లో ▶

## భారీగా బంగారం, వెండి పట్టివేత

- మియాపూర్‌లో పోలీసులు తనిఖీలు
- భారీగా బంగారం పట్టివేత
- 27 కేజీల బంగారం సీజ్ చేసిన పోలీసులు

**హైదరాబాద్ (సిటీ బ్యూరో - ప్రశ్న న్యూస్)**

తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమల్లో ఉండడంతో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలో సరైన పత్రాలు లేకుండా నగదు,

6లో ▶



## పోటీ చేసేందుకే బీజేపీకి అభ్యర్థులు లేరు

- రాజ్‌నాథ్ సింగ్ ఎక్కువగా మాట్లాడుతున్నారు

- తెలంగాణకు రావాల్సిన నిధులను బీజేపీ ఆపేసి, అభివృద్ధిని అడ్డుకుందన్న హరీశ్ రావు
- బీజేపీకి పోటీ చేసేందుకు అభ్యర్థులే లేరని ఎద్దేవా
- అసెంబ్లీకి పోటీ చేయమని కిషన్ రెడ్డి, బండి సంజయ్ తప్పుకుంటున్నారన్న మంత్రి
- ఇతర రాష్ట్రాలది తెలంగాణ పథకాలను మేనిఫెస్టోలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితన్న హరీశ్ రావు

6లో ▶



## ఆ పసిప్రాణాన్ని తీయలేం

### - మహిళ అబార్షన్ కు నిరాకరించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని కోరుతూ ఓ మహిళ చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. కొద్ది రోజుల క్రితం

6లో ▶



# పీసీసీ మాజీ అధ్యక్షులంతా కాంగ్రెస్‌ను ఎందుకు వీడారు ?

## - కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాబితా- బీఆర్ఎస్ మానిపెస్టో తో రాష్ట్ర రాజకీయాల్లో వేడి
## - కాంగ్రెస్ మాజీ పీసీసీ అధ్యక్షులు పార్టీ వీడడం లోని అంతర్యమేంది
## - కాంగ్రెస్ పై మాజీ పీసీసీ అధ్యక్షుల ఆరోపణల్లో నిజమెంతా
## - పొన్నాల రాజీనామతో కాంగ్రెస్ కు నష్ట మెంతా బీఆర్ఎస్ కు లాభమెంతా

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అభ్యర్థుల తొలి జాభిత ప్రకటన, బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదలతో ఎన్నికల రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.అక్టోబర్ 9న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైనప్పటికీ కొంత స్తబ్దుగా ఉన్న రాష్ట్ర రాజకీయాలు ఆదివారం నుండి వేడెక్కాయి. దీనికి రెండు రోజుల ముందు తెలంగాణ తొలి పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య సొంత పార్టీపై తీవ్ర ఆరోపణలు చేస్తు రాజీనామా చేయగా ఆ వెంటనే బీఆర్ఎస్ నేత, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రంగంలోకి దిగి ఆయన్ను తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఆ తరువాత పొన్నాల ప్రగతి భవన్‌కు వెళ్లి బీఆర్ఎస్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును కలిసి సోమవారం జనగామలో కేసీఆర్ నిర్వహించిన బహిరంగ సభలో పొన్నాల బీఆర్ఎస్ కండువా కప్పుకోవడం వంటి పరిణామాలన్ని చకచకా జరిగిపోయాయి. ఎన్నికలకు ముందు టికెట్ రానివాళ్లు, ఎన్నికల తరువాత గెలిచినవాళ్లలో కొందరు పార్టీలు మారడం కొత్తేమీ కానప్పటికీ ప్రస్తుతం పొన్నాల కాంగ్రెస్‌ను వీడడం చర్చనీయాంశంగా మారింది. ఉన్నత విద్యావంతుడిగా, రాష్ట్ర విభజన కాలంలో పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న నేతగా, కాంగ్రెస్ పార్టీకి విధేయుడైన బీసీ నేతగా ఆయనకు మంచి పేరుంది.అయితే, తెలంగాణ ఏర్పడిన తరువాత, అంతకుముందు పీసీసీ అధ్యక్షులుగా పనిచేసి ఇంకా రాజకీయాల్లో ఉన్న తెలంగాణ ప్రాంత నేతల్లో ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఆయన కంటే ముందు ఆ పదవిలో ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి 30 ఏళ్ల కిందట ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన వి.హనుమంతరావు (వీ.హెచ్) తప్ప మిగితా వారంతా బీఆర్ఎస్ పార్టీలో చేరడం గమనార్హం. తెలంగాణ ఏర్పాటు నేపథ్యంలో కాంగ్రెస్ 2014 మార్చిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు వేర్వేరుగా పీసీసీ అధ్యక్షులను నియమించగా ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షుడిగా రఘువీరారెడ్డి, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా పొన్నాల లక్ష్మయ్య సుమారు ఏడాది పాటు పొన్నాల పీసీసీ అధ్యక్షుడిగా పనిచేసారు.2014 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పరాజయం పాలైంది. కొత్త రాష్ట్రంలో అప్పటి టీఆర్ఎస్ తొలి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో సుమారు ఏడాది తరువాత 2015 మార్చిలో పొన్నాల స్థానంలో ఉత్తమ్ కుమార్ రెడ్డిని పీసీసీ అధ్యక్షుడిగా నియమించారు. అయితే గత నాలుగు దశాబ్దాలలో ఉమ్మడి రాష్ట్రంలో కానీ, తెలంగాణ ఏర్పడిన తరువాత కానీ కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేసిన తెలంగాణ నేతల్లో ఎక్కువ మంది ఆ పార్టీని వీడారు. 2011లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 48 గంటల పాటు చేపట్టిన దీక్షలో కాంగ్రెస్ నేతలతో కలిసి కె.కేశవరావు, పొన్నాల, డి.శ్రీనివాస్ (డీఎస్), కె.కేశవరావు (కేకే) వంటి కాంగ్రెస్ సీనియర్లు, ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షులుగా పనిచేసిన వీరు బీఆర్ఎస్‌లో చేరి పదవులు పొందారు. డి.శ్రీనివాస్ 2004 నుంచి 2005 వరకు ఒకసారి, 2008 నుంచి 2011 వరకు మరోసారి పీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారు. కాంగ్రెస్ రెండు సార్లు వరుసగా అధికారంలోకి వచ్చి, రెండుసార్లు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన సందర్భాలలో పీసీసీ అధ్యక్షుడిగా డీఎస్ ఉన్నారు.మధ్యలో 2005 నుంచి 2008 వరకు కె.కేశవరావు పీసీసీ అధ్యక్షుడిగా పనిచేశారు. అంతకుముందు ఎం.సత్యనారాయణరావు, వి.హనుమంతరావు కూడా పీసీసీ అధ్యక్షులుగా పనిచేశారు. వీరిలో ఎం.సత్యనారాయణరావు కోవిడ్ సమయంలో 2021లో మరణించే వరకు కూడా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. ఇక వి.హనుమంతరావు ఇప్పటికి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. ఇదిలా ఉండగా డి.శ్రీనివాస్ 2015లో టీఆర్ఎస్‌లో చేరారు. 2016లో టీఆర్ఎస్ ఆయన్ను రాజ్యసభకు పంపించింది. 2022 జులై వరకు ఆయన రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు.2023 మార్చిలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ నేతలు చెప్పినను ఆ మరుసటి రోజే ఆయన రాజీనామా చేస్తున్నట్లు లేఖ విడుదల చేశారు. ప్రస్తుతం క్రియాశీల రాజకీయాలకు స్వస్థి పలికారు. ఇక కే.కేశవ రావు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిన వెంటనే సెక్రటరీ జనరల్ పధవిని పొందారు. డి.శ్రీనివాస్ కంటే ముందు కె.కేశవరావు కూడా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందే ఆయన 2013లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి 2014లో టీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆయనను పార్టీ సెక్రటరీ జనరల్ గా నియమించి అదే ఏడాది రాజ్యసభకు పంపించింది.కాంగ్రెస్ పార్టీలో ఉండగా 2012తో రాజ్యసభ సభ్యుడిగా ఆయన పదవీ కాలం ముగిసింది. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనకు రాజ్యసభ సభ్యత్వం కొనసాగింపు రాలేదు. బీఆర్ఎస్‌లో చేరిన తరువాత 2014లో రాజ్యసభకు ఎన్నికైన ఆయన అప్పటి నుంచి రాజ్యసభ ఎంపీగా కొనసాగుతున్నారు. అలాగే అయన కుమార్తె గద్వాల విజయలక్ష్మి 2021 నుంచి హైదరాబాద్ మేయర్ పదవిలో కొనసాగుచున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ఆలస్యాన్ని నిరసిస్తు కే.కే కాంగ్రెస్ పార్టీని వీడారని, ఆ సమయంలో ఆయన టీఆర్ఎస్‌లో చేరడంతో కేసీఆర్ బలం పెరిగినట్లయిందని, అందుకే కీలకమైన సెక్రటరీ జనరల్ పదవి ఇచ్చారని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేసారు చేసారు. కే.కేకు ఇప్పటికీ కేసీఆర్ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉందని, అందుకే ఆయన కేసీఆర్ పక్కనే కనిపిస్తారని పలువురు అభిప్రాయపడ్డారు.



### ఇప్పుడు పొన్నాల వంతు

తాజాగా పొన్నాల లక్ష్మయ్య కూడా కారు ఎక్కడంతో కాంగ్రెస్ పార్టీలో ఉన్నత పదవులు అందుకున్న బీసీ నేతలు ఎందుకు ఆ పార్టీకి దూరమవుతున్నారన్న ప్రశ్న వినిపిస్తోంది. పొన్నాల కూడా తన రాజీనామా సమయంలో కాంగ్రెస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరుగుతోందంటు ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ సమాజంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు కాంగ్రెస్ పార్టీలో అవమానం జరుగుతోందని ఆయన తన రాజీనామా లేఖలో ఆరోపించారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు సీట్లు కావాలని అడిగితే పార్టీలో ఆ విషయంపై చర్చే జరగలేదని, దొంగ సర్వేలతో బీసీలకు సీట్లు రాకుండా చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసేందుకు ప్రయత్నించినను తనకు అవకాశం దొరకలేదని పొన్నాల ఆరోపించారు. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభావం తగ్గిందని, కాంగ్రెస్ బలం పుంజుకొంటోందని రకరకాల వాదనలు వినిపిస్తున్న వేళ కాంగ్రెస్ నుంచి తమ పార్టీలోకి పొన్నాల వంటి నాయకుడు రావడాన్ని మంచి సంకేతంగా భావించి బీఆర్ఎస్ చకచకా అడుగులు వేసిందనే వార్తలు గుప్పుమంటున్నాయి.

### ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం 50 శాతం సీట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకే

బీసీలకు పార్టీలో ప్రాధాన్యం లేదన్న ఆరోపణ సరికాదని కాంగ్రెస్ నేతలు అంటున్నారు పీసీసీ అధ్యక్షుడిని కాబట్టి మంచైనా, చెడ్డయినా తననే అంటారని, ఏఐసీసీ ఆదేశాల మేరకే తాను పనిచేయాల్సి ఉంటుందని, పార్టీ కోసం పని చేసిన వారిలో కొందరు అనుకున్నట్లు జరగక పోవడం వల్ల ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని, వారి బాధను తాను అర్థం చేసుకోగలనని రేవంత్ రెడ్డి అన్నారు. ఇక పొన్నాల లక్ష్మయ్య విషయంలో రేవంత్ రెడ్డి స్పందిస్తు తెలంగాణ ఏర్పాటు అయ్యాక పార్టీ ఆయనను మొట్ట మొదటి పీసీసీ అధ్యక్షుడిని చేసిందని, ఆయన ఓడిపోవడంతో పాటు పార్టీని కూడా గెలిపించ లేకపోయారని, ఆ తరువాత 2018 ఎన్నికల లోను పొన్నాల ఓటమి పాలయ్యారని గుర్తు చేస్తు పొన్నాల కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవులను అనుభవించారని రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు. సీనియర్ అయినంత మాత్రాన సరిపోదని, సిన్సియర్‌గా కూడా ఉండాలని రేవంత్ రెడ్డి హితవు పలుకుతు జనగామకు ఇంకా అభ్యర్థిత్వం ఖరారు కాక ముందే పొన్నాల తొందరపడి పార్టీని వీడారని రేవంత్ అభిప్రాయపడ్డారు.ఇప్పటి వరకు 45 శాతం సీట్లు మాత్రమే ఇచ్చామని, ఇంకా 55 సీట్లకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉందని, ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 శాతం సీట్లు ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు.

### అసంతృప్తులను బుజ్జగించేందుకు కమిటీ

పార్టీలో అసంతృప్త నేతలను బుజ్జగించేందుకు, టికెట్ రాని ఆశావహులతో చర్చించేందుకు కాంగ్రెస్ నలుగురు సభ్యులతో ఒక కమిటీ వేసిందని,ఈ ఫోర్‌మెన్ కమిటీలో సీనియర్ నేత జానారెడ్డి, తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మాణిక్ రావ్ ఠాక్రె, మరో ఇద్దరు నేతలు దీప దాస్‌మున్షీ, మీనాక్షి నటరాజన్ ఉన్నారని, టికెట్లు రాని ఆశావహులతో మాట్లాడి వారు పార్టీని వీడకుండా చూడడం, క్షేత్రస్థాయిలో పరిస్థితులను వారికి వివరించి పార్టీ కోసం పనిచేసేల ఒప్పించడం వీరి బాధ్యత అని రేవంత్ రెడ్డి తెలిపారు. పార్టీ కోసం జండా మోసి, అహర్నిషలు పనిచేసిన నాయకులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగద ఈ సందర్భంగా స్పష్టం చేసారు.

## జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా సంపతి తారకేశ్వర రెడ్డి




**నంద్యాల** నంద్యాల జిల్లాలో పాణ్యం నియోజకవర్గంలో బిజెపి పార్టీకి ఎన్నో ఏళ్లుగా సేవలు అందించిన సీనియర్ కార్యకర్త సంపతి తారకేశ్వరరెడ్డిని నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరమ్మ గుర్తించి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తారకేశ్వరరెడ్డికి సంబంధించిన దాయాదులు, బంధువులందరూ ఇతర పార్టీలలో ఉన్నత పదవులలో ఉన్నప్పటికీ వారిని విభేదించి కల్లూరులో 30 సంవత్సరాలుగా బిజెపి పార్టీ కోసము ఎన్నో సేవలందించారు. పలుమార్లు బిజెపి పార్టీ అభ్యున్నతి కోసం గొడవలు, అవమానాలు పడిన సందర్భాలు ఉన్నాయి. బిజెపి పార్టీలో కార్యకర్తలతో, నేతలతో సన్నిహితంగా ఉండి, అవసరమైన సమయంలో నేనున్నాను అంటూ ముందుండి, స్వతంగా ఖర్చు పెట్టి కార్యక్రమాలు విజయవంతం చేసిన సందర్భాలెన్నో ఉన్నాయి. ఫలితంగా ఈరోజు నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సంపతి తారకేశవరెడ్డి గారికి హృదయపూర్వకంగా అభినందనలు తెలుపుతూ మరిన్ని పదవులు చేపట్టాలని కోరుకుంటున్నామని నేషనల్ హార్ట్ కల్చర్ బోర్డు డైరెక్టర్ గోకులపాడు సింగం సోమశేఖరరెడ్డి, మాదం కోటేశ్వరరావు, దాసరి రామచంద్రారెడ్డి, నందికోట్కూరు మాజీ జిల్లా అధ్యక్షుడు పిట్టం ప్రతాప్ రెడ్డి, నందికుంట మల్లెల క్రిష్ణారెడ్డి, తూంకుంట శివారెడ్డి, ఆళ్ళగడ్డ బోరెడ్డి లక్ష్మి రెడ్డి, డోన్ రమణ, ఆత్మకూరు, బనగానపల్లె, నంద్యాల, పాణ్యం నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు తెలిపారు.

## తిరుపతి రూరల్ పాడి పేటలో... జగనన్న ఆరోగ్య సురక్ష...



**తిరుపతి** ప్రజలందరిని ఆరోగ్యవంతులుగా చెయ్యడానికే మన రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమ్మాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పాడి పేట సర్పంచ్ ఎన్.ధనముని రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తిరుపతి రూరల్ పాడి పేట, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడిపేట గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రజలకు ఉచిత వైద్య పరీక్షల నిర్వహించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచిత మందులతో పాటు అవసరమైన వారికి చికిత్స నిమిత్తం ఆరోగ్యశ్రీ పరిధిలో గల ఆసుపత్రులకు సూచించారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపులో కంటి పరీక్షలు, చిన్న పిల్లల వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్ ,చర్మవ్యాధి వైద్య నిపుణులు పాల్గొని తమ సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా 600 మంది లబ్ధిదారులు పాల్గొని తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాడిపేట సర్పంచ్ ధనముని రెడ్డి మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరూ ఆరోగ్యం వంతులుగా ఉండాలనే ఉద్దేశంతో ఈ మెడికల్ క్యాంపులో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఏ ఒక్క పేదవాడు వైద్యం చేసుకునే నిమిత్తం ఒక్క రూపాయి కూడా ఖర్చు కాకుండా రాష్ట్ర ప్రభుత్వమే అన్ని పరీక్షలు చేయించి వైద్యం చేయించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలందరూ ఈ మెడికల్ క్యాంపులను ఉపయోగించుకోవాలనీ కోరారు. ఈ కార్యక్రమం సజావుగా జరగడానికి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎంతగానో తోడ్పడ్డారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీఎన్. చంద్రశేఖర్ రెడ్డి,వి.అర్. ఓ రమేష్ బాబు ,దామినేడు పి.హెచ్.సి వైద్యాధికారులు డాక్టర్ పద్మజా , స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ఎన్ .ఉదయశ్రీ,ఎం.పి.హెచ్. ఏ నరేష్ ,ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దివాకర్ రావుకు వ్యతిరేకత

**మంచిర్యాల** మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ పరిధి సీతారాంపల్లిలో పర్యటించిన మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుకు ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. తమ సమస్యలను పరిష్కరించకుండా మళ్లీ ఎన్నికలు వస్తున్నాయని పర్యటనలు, ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఓటేసిన తమకు ప్రశ్నించడం కూడా తెలుసు అని, ఈ ఎన్నికల్లో ప్రస్తుతం ఎమ్మెల్యేకు తగిన బుద్ధి చెప్తామన్నారు.

## ప్రపంప్రపంచ ఆహార భద్రత దినోత్సవం...

### - నిరాశ్రయులకు భోజనవసతి - రాయలసీమ శకుంతల



**కర్నూలు :** నేడు ప్రపంచ ఆహార దినోత్సవం పురస్కరించుకొని కర్నూల్ నగరంలోని మహిళా నిరాశ్రయుల వసతి గృహంలో మహిళలకు వృద్ధులకు రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు వసతి గృహ నిర్వాహకురాలు రాయలసీమ శకుంతల ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా... నిరాశ్రయుల వసతి గృహంలోని వారికీ వంట చేసి భోజన వసతి కల్పించారు. అనంతరం రాయలసీమ శకుంతల మాట్లాడుతూ.. ప్రపంచ ఆకలి సూచీ లో 116 దేశాలకు గాను భారత్ స్థానం 101 చేరింది అన్నారు. ఆకలితో మరణించే వారి సంఖ్య సగటున 10 వేల నుంచి 25 వేలకు ఉంటుంది. ఆకలితో బాధపడే వారిలో అధిక శాతం మహిళలే ఉన్నారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 47 ప్రకారం పౌరులందరికీ పోషకాహార భద్రత కల్పించడం ప్రభుత్వాల విధి తక్కువ వ్యవసాయ క్షేత్రంలో ఎక్కువ ఉత్పత్తులు సాధించేందుకు వ్యవసాయరంగ నిపుణులు శాస్త్రవేత్తలు కృషి చేయవలసిన అవసరం ఎంతో ఉంది. ప్రభుత్వాలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు పౌష్టికాహార లోపం నివారణకు కృషి చేయాలన్నారు. రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. దేశానికి రైతు వెన్నెముక అని కొనియాడారు. ఇక్కడి నిరాశ్రయులకు అవసరమైన వంటకు కావలసినా సరుకులు, బట్టలు సహాయం చేయదాలచిన వారు 7386909207 సంప్రదించవచ్చు

## చిన్నశేష వాహన సేవలో కర్ణాటక కళాకారుల కోలాహలం

### - స్వామివారి ఎదుట ప్రదర్శనలివ్వడం పూర్వజన్మసుకృతం
### - మీడియా సమావేశంలో సంతోషం వ్యక్తం చేసిన కళాకారులు

**తిరుమల :** శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన సోమవారం ఉదయం చిన్నశేష వాహనసేవలో కర్ణాటక రాష్ట్రం నుంచి విచ్చేసిన కళాబృందాలు చక్కటి ప్రదర్శనలిచ్చాయి.

శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో కొందరు కళాకారులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి, శేషువులు, గరుత్మంతుని వేషధారణలో ఉండగా మరికొందరు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలకు నృత్యం చేశారు.అదేవిధంగా, బెంగళూరుకు చెందిన దీప్తి బృందం జానపద నృత్యంతో ఆకట్టుకున్నారు. అనంతపురానికి చెందిన గీతాలక్ష్మి బృందం సంప్రదాయ నృత్యరూపకంతో అలరించారు. బెంగళూరుకు చెందిన నాగరాజు బృందం సుగ్గికునిత అనే ప్రాచీన జానపద కళారూపాన్ని ప్రదర్శించి భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నారు. బెంగళూరుకు చెందిన అనన్యా హరీశ్ బృందం నాగిని నృత్యంతో కనువిందు చేశారు. హైదరాబాదుకు చెందిన శ్రీధర్ బృందం ఆధ్వర్యంలో కోలాట నృత్య ప్రదర్శన అలరించింది. మైసూర్ కు చెందిన శ్రీవిద్య బృందం సంకీర్తనా నృత్యంతో కనువిందు చేశారు. టీటీడీ బాలమందిర్ విద్యార్థుల కోలాట నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. బెంగళూరుకు చెందిన ఎస్. సవిత బృందం ఆధ్వర్యంలో కీలుగుర్రం నృత్యం నయనానందకరంగా సాగింది. బెంగళూరుకు చెందిన రేణుకా ప్రసాద్ బృందం ఆధ్వర్యంలో ఆకట్టుకునే వేషధారణతో యక్షగానం అలరించింది. ఉడిపికి చెందిన వీణా బృందం ఆధ్వర్యంలో కునిత సంకీర్తన అనే జానపద కళారూపాన్ని ప్రదర్శించారు. బెంగళూరుకు చెందిన టి.కవితా బృందం ఆధ్వర్యంలో భద్రకాళి నృత్య రూపకాన్ని ప్రదర్శించి ఆకట్టుకున్నారు. బెంగళూరుకు చెందిన కె.ఎన్.చేతన్ బృందం కీలుగుర్రాల నృత్య విన్యాసంతో ఆకట్టుకున్నారు. ముంబయికి చెందిన నాగరాజు గోపాల్ బృందం తమ కోలాట విన్యాసాలతో భక్తులను మైమరిపించారు. తిరుమల బాలాజీ నగర్ కు చెందిన డి.శ్రీనివాసులు బృందం ఆధ్వర్యంలో కోలాట నృత్యాలతో అలరించారు. మొత్తం 15 బృందాల్లో 411 మంది కళాకారులు పాల్గొన్నారు.

### పూర్వజన్మసుకృతం : కళాకారులు

వాహనసేవ అనంతరం వివిధ కళాబృందాలకు చెందిన కళాకారులు మీడియా సెంటర్‌లో మీడియాతో మాట్లాడారు. స్వామివారి ఎదుట మాడ వీధుల్లో ప్రదర్శనలివ్వడం పూర్వజన్మ సుకృతమని సంతోషం వ్యక్తం చేశారు. చాలా కళాబృందాలు ఉండగా తమకు అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. టీటీడీ అధికారులు చక్కటి బస, భోజన ఏర్పాట్లు చేశారని తెలిపారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజగోపాల్, దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు, అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డా. విభీషణశర్మ పాల్గొన్నారు.

## జెడ్ రాగంపేటలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు



**జగ్గంపేట** గండేపల్లి మండలం జడ్ .రాగంపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జ్యోతుల కాకినాడ జిల్లా సబ్ కలెక్టర్ ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల చంటిబాబు కాకినాడ జిల్లా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సీఎం జగన్మోహన్ రెడ్డి.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు అన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన పలు విభాగాలలో .నాయకులు సైతం బీపీ,కంటి తదితర పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవైయస్ రాజశేఖర్రెడ్డి ప్రజల కోసం ఆరోగ్య శ్రీ,108 అంబులెన్స్ ప్రారంభిస్తే సీఎం జగన్మోహన్రెడ్డి రెండు అడుగులు ముందుకు వేసి ప్రజల కోసం ఫ్యామిలీ డాక్టర్స్,విలేజ్ క్లినిక్స్,జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారని కొనియాడారు. గ్రామ సర్పంచ్ కందుల చిట్టిబాబు తన సొంత పొలాన్ని రైతు భరోసా .గ్రామ సచివాలయం వైయస్సార్ విలేజ్ క్లినిక్ నిర్మించడం కోసం తన సొంతపొలాన్ని స్వర్గీయులు కందుల కొండయ్యదొరగారు పేరునదానంగా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు అంతే కాకుండా గ్రామస్తులకు ఎటువంటి సమస్యలు ఉన్న తానే దగ్గరుండి ఆ సమస్యను పరిష్కరిస్తారని అలాంటి నాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండటం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే జ్యోతుల అన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు చిట్టిబాబు ఎంతటిగా అయినా తెగిస్తారని అన్నారు. గ్రామ ప్రజలు తమకు వైద్య సేవలు ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి మండలం ఎంపీపీ చనగళ్ళ దొరబాబు. జడ్పీటిసి పరిమిబాబు. వైస్ ఎంపీపీ కుంచే రాజా. గండేపల్లి సర్పంచ్ మద్దిపట్ల రామకృష్ణ చౌదరి. ఒమ్మి రఘురాం. వ్యవసాయ సలహా మండల సభ్యులు ఓబిన్నివీరబాబు. గండేపల్లి .జగ్గంపేట ముఖ్య నాయకులు కార్యకర్తలు. గండేపల్లిమండల డాక్టర్ సౌమ్య. గ్రామ వాలంటీర్లు సచివాలయ సిబ్బంది. సచివాలయ ఏఎన్ఎం లు. లక్ష్మి. మంగ గ్రామ.విలేజ్ క్లినిక్ డాక్టర్ జయశ్రీ .ఆశ వర్కర్లు రాణి వెంకటలక్ష్మి . గండేపల్లి మండలం ఆశ వర్కర్లు, పి హెచ్ సి,104 సిబ్బంది,ఆశా వర్కర్లు, ఏ ఎన్ ఎమ్ లు,అంగన్ వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాక రేపుతున్న సీపీఐ పొత్తు..!

## కొత్తగూడెం టికెట్ కాంగ్రెస్ కే ఇవ్వాలంటు పొట్ల నాగేశ్వరరావు వర్గీయుల నిరసన

కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) కొత్తగూడెం అసెంబ్లీ బరిలో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరున్నా గెలుపు పక్కా అని అన్ని సర్వేలలో స్పష్టంగా ఉన్నపటికీ పొత్తుల పేరిట టికెట్ సిపిఐ కి ఇస్తామనడం సరైంది కాదంటూ టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు వర్గీయులు జిల్లా కేంద్రం కొత్తగూడెంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. నిన్న మొన్నటి వరకు తమ పార్టీ అభ్యర్థి నిలుచుంటే భారీ మెజారిటీ దక్కుతుందని అనుకున్నామని కానీ కొత్తగూడెం కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలకు విలువ ఇవ్వకుండా టికెట్ సిపిఐ కు ఇస్తామంటే రేపటి నుండి బయట ఎలా తిరగాలని ప్రశ్నిస్తున్నారు... తామొకటి తలిస్తే అధిష్టానం మరొకటి తలించి గెలుపు సాధించే స్థానాన్ని కామ్రేడ్లతో పొత్తు పేరుతో నియోజక వర్గాన్ని ఇవ్వడాన్ని ఒప్పుకోబోమన్నారు. జనరల్ స్థానమైన కొత్తగూడెం నియోజకవర్గాన్ని పొత్తులో భాగంగా సిపిఐ పార్టీకి కేటాయించాడం అంటే ఓటమిని ఒప్పుకున్నట్టే అంటూ పలువురు కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమయం మించి పోలేదని రెండవ లిస్ట్ లో ఎట్టి పరిస్థితుల్లో కొత్తగూడెం టికెట్ కాంగ్రెస్ కే కట్టబెట్టాలని.. కామ్రేడ్లు బలంగా ఉన్న నియోజక వర్గాల్లో సిపిఐకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరునూరైనా కొత్తగూడెంను పొత్తులో వదులుకునే ప్రసక్తే లేదని ఖరాఖండిగా అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి, పినపాక ఎల్డీఎం కోఆర్డినేటర్ మోతుకూరి ధర్మారావు, జిల్లా ఓబీసీ చైర్మన్ అల్లాడి నరసింహారావు, గరీబ్ పేట ఎంపీటీసీ కసనబోయిన భద్రం, కొత్తగూడెం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దం రాజశేఖర్, కొత్తగూడెం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ గౌస్, జిల్లా ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, సీనియర్ నాయకులు కృష్ణహరి సింగ్, శివ, రాందాస్, బీరెల్లి భద్రం, సైదులు, గాండ్ల



సురేష్, కాపా శీను, అరిగే గోపి, యూత్ కాంగ్రెస్ నాయకులు బట్టు మురళి, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ ఉస్మాన్, పాల్వంచ టౌన్ ప్రెసిడెంట్ హెచ్ మధు, పాల్వంచ మండల ప్రెసిడెంట్ భూక్యా గిరి ప్రసాద్, లక్ష్మీదేవిపల్లి మండల ప్రెసిడెంట్ అరుణ్, సాయి, కోటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్ షాపును ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్ షాపును ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి మార్గం ఎంచుకుని పది మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమని అన్నారు. ధరలు, నాణ్యత విషయంలో వినియోగదారులు నమ్మకాన్ని పెంచే విధంగా వ్యాపారం నిర్వహించి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మారబోయిన రఘునాథ్ యాదవ్,ఎన్ఎన్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు భేరి రాంచందర్ యాదవ్, ఖాసీం సర్, రమణి, రాజ్ కుమార్, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్ చారీ, తిరుమల చారీ, మహేష్ చారీ,రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోగరహిత జీవనం యోగాతోనే సాధ్యం

**- స్వామీ పరమార్థ దేవ్**

**- ఉచిత ఇంటిగ్రేటెడ్ యోగ శిబిరాన్ని నిర్వహించిన భారత్ స్వామి ట్రస్ట్**

శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) తారానగర్ లోని విద్యానికేతన్ స్కూల్ లో పతంజలి యోగ సమితి, భారత్ స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత ఇంటిగ్రేటెడ్ యోగ శిబిరాన్ని నిర్వహించారు. పతంజలి యోగ పీఠ్ జాతీయ అధ్యక్షులు పూజ్య డాక్టర్ పరమార్థ దేవ్ పర్యవేక్షణలో కొనసాగిన ఈ శిబిరంలో శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాలకు చెందిన యోగ ప్రియులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. శిబిరార్థులచే వ్యాయామ,ఆసన,ప్రాణాయామాలు చేయించిన స్వామీజీ పలు ఆరోగ్య నియమాలను సూచించారు. రోగరహిత జీవనం యోగాతోనే సాధ్యమని అన్నారు. రోజువారి జీవితంలో ఆహార, జల, నిద్రా నియమాలు విధిగా పాటించాలని అన్నారు. మనం తీసుకునే ఆహారంలో పాలు, పెరుగు, వెన్న, నెయ్యి,ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు చేర్చాలని సూచించారు. భారతీయ జీవన విదానం,రిషి పరంపర విశ్వ వ్యాప్త ప్రాచుర్యం పొదండం శుభసూచకమని అన్నారు. పూర్వీకుల ఆచార వ్యవహారాలు పూర్తిస్థాయిలో తిరిగి వాడుకలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంట్లో రోజు తప్పనిసరిగా యోగా, హోమం చేయాలని సూచించారు. అనేక రోగాలకు ప్రాణాయామమే దివ్య ఔషదమని



అన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీదర్ జీ గారు, సంఘటన మంత్రి నందనం కృపాకర్, ఉపాధ్యక్షులు శివకుమార్, పతంజలి యోగ సమితి రాష్ట్ర అధ్యక్షులు శివుడు, హైదరాబాద్ వెస్ట్ అధ్యక్షులు విఠల్,



యోగ ప్రచారకులు అశోక్ ఆర్య, రామ ముని, హైదరాబాద్ వెస్ట్ జిల్లా బి ఎస్ టి ఉపాధ్యక్షులు నూనె సురేందర్, యువ భారత్ అధ్యక్షులు పుట్ట వినయ కుమార్ గౌడ్ పతాంజలి యోగ సమితి ప్రతినిధులు ధీరజ్ సింగ్, తరిగొప్పుల స్వేత, జగన్నాథం, వెంకటేశ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మంథని లో బీజేపీ గెలుపు ఖాయం

**బీజేపీ రాష్ట ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ రావ్**



మంథని( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన బీజేపీ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా ఇంచార్జ్ రావుల రామ్ నాథ్ మంథని మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చంద్రుపట్ల సునీల్ రెడ్డి చీలారపు పర్వతాలు హాజరయ్యారు. అనంతరం నాయకులు మాట్లాడుతూమంథని ప్రాంతంలో అసమర్థ కాంగ్రెస్, అవినీతి బిఆర్ఎస్ కి ఇక మనుగడ లేదని, ఒక కొత్త నాయకత్వానికి ప్రజలు పట్టం కట్టడానికి నిశ్చయించుకున్నారన్నారు. 40 సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ మంథని ప్రాంతానికి చేసింది ఏంటని ప్రశ్నించారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ అన్ని వనరులను దోచుకొని అవినీతి సొమ్మును పోగు చేసుకున్నదని అన్నారు. హత్య రాజకీయాలకు, గంజాయి పాలనకు ఇక చరమగీతం పాడుదాం అని పిలుపునిచ్చారు. బిజెపికి,తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు సునీల్ రెడ్డి కి ఒక అవకాశం ఇవ్వాలని, పేద బడకు బలహీన వర్గాలకు సముచిత స్థానం బిజెపిలో మాత్రమేనని వివరించారు. దానికి నిదర్శనం ప్రధాని నరేంద్ర మోదీ రామ్నాథ్ కోవింద్ , ద్రౌపది ముర్ము కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందుబాటులో, అసలు సిసలైన అర్హులకు చెందే విధంగా ఉంటాయని అన్నారు. కానీ టిఆర్ఎస్ పథకాలు కేవలం వారి కార్యకర్తలకు, నాయకులకు తప్ప పేద ప్రజలకు చెందావన్నారు, కాంగ్రెస్ ఇస్తున్న ఆరు దొంగ హామీలు గ్యారంటీ వారంటీ లేని హామీలని, ప్రజలను మభ్యపెట్టడానికి ఆచరణ సాధ్యం కానీ వాటిని మేనిఫెస్టోలో పెట్టి ప్రజలను మోసగిస్తున్నారని అప్పుల రాష్ట్రాన్ని ఇంకా అప్పుల పాల చేయడానికి ఇటువంటి దొంగ హామీలు ఇస్తున్నారని సప్పండ జాతుల, వర్గాలకు న్యాయం బిజెపితోనే ఈ ఒక్కసారి బిజెపి అభ్యర్థి సునీల్ రెడ్డి గారికి అవకాశం ఇచ్చి, మంథని అభివృద్ధిని కోరుకోవాలని పిలుపునిచ్చారు.... ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్ రావు, కొకన్వీనర్ నాంపల్లి రమేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్, ,జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శ్రీధర్, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి,జిల్లా అధికార ప్రతినిధి పోతార వేణి క్రాంతి కుమార్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పగే రంజిత్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండ మల్లారెడ్డి,బీ ఎస్ ఏ ఇంచార్జ్ చిలువేరి సతీష్, మండలాల పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, వీరబోయిన రాజేందర్, జంగంపల్లి అజయ్, ప్రజల కుమార్, ముడతనపల్లి ప్రభాకర్, బొమ్మన భాస్కర్ రెడ్డి, పిలుమరి సంపత్, సిరిపురం శ్రీమన్నారాయణ, కోయల్ కార్ నిరంజన్, ఇన్చార్జిలు సబ్బాని సంతోష్, తోట మధుకర్, ములుమూరి శ్రీనివాస్, ఎడ్ల సదాశివ్, తోగరి తిరుపతి, రామగిరి నాగరాజు, బిరుదు గట్టయ్య, బోగోజు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# టీ వర్క్స్ లో ఐదు రోజుల పాటు నిర్వహించిన డాక్టర్ కలం లేగసీ హ్యాకథాన్ విజయంవంతం

శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) మాజీ రాష్ట్రపతి, మిసైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా రాయదుర్గం టి వర్క్స్ లో విద్యార్థులకు డాక్టర్ కలామ్స్ లెగసి హ్యాకథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా గోకరాజు రంగరాజు ఇంజనీరింగ్ కాలేజీ,శ్రీనిధి, వీఎన్ ఆర్ తో పాటు పలు ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలకు చెందిన విద్యార్థులు, స్టార్టప్ లను ఆవిష్కరించారు. నిత్య జీవితంలో అవసరమైన వస్తువులను ఆవిష్కరించడమే కాకుండా వాటిని తయారు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా విద్యార్థులు చేసిన ఆవిష్కరణలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఐట్రిపుల్ రోబోటిక్, ఆటోమెషీన్ ఛైర్మెన్ డాక్టర్ సుదర్శన్ జయబాలం, డాక్టర్ రమాదేవి, కేంద్ర, సూక్ష్మ, మధ్యతరగతి, మంత్రిత్వ శాఖ డైరెక్టర్ గ్లోరీ స్వరూప, గోకరాజు రంగరాజు డైరెక్టర్ జంద్యాల నారాయణ మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విద్యార్థుల సృజనాత్మకతకు పట్టం కడుతూ వారిని ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో కొత్త ఆవిష్కరణలకు ఆస్కారం ఇస్తూ వారిని ప్రోత్సహించేందుకు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఇన్నోవేషన్స్ అనేవి ఎప్పుడూ జరగాలన్న ఉద్దేశ్యంతో మొదలు



పెట్టిన ఈ కార్యక్రమం నిరంతరం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఇన్నోవేషన్స్ కార్యక్రమంలో పాల్గొనేందుకు మొత్తం 60 కాలేజీలకు సంబంధించిన విద్యార్థులు పోటీపడగా అందులో నుండి 21 కాలేజీలకు చెందిన వినూత్నమైన ప్రాజెక్ట్ లు తయారు చేసిన విద్యార్థులను ఇక్కడికి ఆహ్వానించినట్లు తెలిపారు. విద్యార్థుల ఆవిష్కరణలు సమాజానికి ఉపయోగపడాలని, కేవలం ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శించడమే కాకుండా వాటిని ప్రజా అవసరాల కోసం ఉపయోగపడేలా రూపొందించాలని అన్నారు. అలాంటి వాటికి



ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అందించేలా ప్రయత్నిస్తామని కేంద్ర సూక్ష్మ, మధ్య తరహా ప్రాజెక్టు డైరెక్టర్ గ్లోరీ స్వరూప తెలిపారు. డాక్టర్ సుదర్శన్, మౌనిక, గోకరాజు రంగరాజు , అలీప్, వీ హబ్ సహాయం తో ఇటీవల తాము తయారు చేసిన రోబోలకు ప్రధాని నరేంద్ర మోడీ నుండి అభినందలు లభించాయని, అలాగే ఇరానీ ఛాయ్ ప్రాజెక్టు విజయవంతం అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, టీ వర్క్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంథని భీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కు బీ-ఫామ్ అందించిన సీఎం కేసీఆర్

మంథని (ప్రశ్న న్యూస్ ) సీఎం కేసీఆర్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కు బీ- ఫామ్ అందజేశారు. హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కు ఆయన బీ-ఫామ్ అందజేశారు. గత నెలలో మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్ట మధూకర్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు



సోమవారం సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే అభ్యర్థిగా బీ-ఫామ్ అందుకున్నారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడుతూ తనపై నమ్మంకం తో మూడోసారి పార్టీ భీ-ఫామ్ అందించిన సీఎం కేసి ఆర్ కి సహకరించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కి హృయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# స్మరించుకున్న చిలిపిచేష్టలు మాస్టారు తిట్ల తీపిగుర్తులు..!

**1998-1999 బ్యాచ పూర్వ విద్యార్థుల ముఖాల్లో వెలుగు..**

**ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

జూలూరుపాడు (ప్రశ్నన్యూస్) జూలూరుపాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-1999 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు 25 ఏళ్ల తర్వాత ఒకరికొకరు కలుసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులకు విద్యార్థులంతా కలిసి, సన్మానించుకున్నారు. పూర్వ విద్యార్థులైన, సతీష్, సురేష్, నరేష్, నరసింహారావు, నరేష్, కరీముల్లాలు కమిటీగా ఏర్పడి సుమారు15 రోజుల్లో విద్యార్థుల ఫోన్ నెంబర్లు సేకరించి అందర్నీ ఒక తాటిపైకి తెచ్చి సోమవారం ఘనంగా నిర్వహించారు గురువులను మండల కేంద్రం నుండి ఓపెన్ టాప్ జీపులో కూర్చోబెట్టుకొని పూలు చల్లుతూ కోలాహలంగా సభా వేదిక వద్దకు తీసుకువెళ్లి గురువులను ఘనంగా సన్మానించుకున్నారు అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి మరణించిన కొందరు ఉపాధ్యాయులకు




శ్రద్ధాంజలి ఘటించారు అసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చదువు చెప్పిన రోజులను గుర్తు చేసుకుని సంతోషం వ్యక్తం చేసారు, భక్తిశ్రద్ధలతో చదువుకున్న విద్యార్థులు అందరూ ఉన్నత స్థాయిలో ఉండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు అదేవిధంగా వారి పిల్లలను కూడా ఉన్నత స్థాయికి



తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు చదువు చెప్పిన గురువులను గుర్తుంచుకొని సన్మానించి విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులు అప్పటి చదువు వల్లనే ఈరోజు ఉన్నత స్థితిలో ఉన్నామని గురువుల మేలు ఎప్పటికీ మర్చిపోమని అప్పటి చిలిపి పనులను గుర్తు చేసుకుంటూ మాస్టారు తిట్టిన తిట్లు నెమర వేసుకున్నారు ఈ కార్యక్రమంలో గురువులు లక్ష్మీనరసయ్య, విశ్వనాథరాజు, సూరి, రామ్మూర్తి, వీరనారాయణ నాగేశ్వరరావు, సునీల్, వాణి, మణెమ్మలు పాల్గొన్నారు..

## శబరిమల మహా పాదయాత్ర ప్రారంభం

**ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సాయిబాబా**



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న)ముత్యం రెడ్డి నిర్మిస్తున్న దివ్య జ్యోతి ఆడియోస్ అండ్ వీడియో యూట్యూబ్ ఛానల్ వారి జై శ్రీ రామ్ శబరిమళ మహా పాదయాత్రను సోమవారం ఉదయం నానక్ రాంగూడ రంగనాథ స్వామి ఆలయం నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమర్శెట్టి సాయిబాబా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాములందరికి శాలువాతో సత్కారించి పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దివ్యజ్యోతి నిర్మాత ముత్యం రెడ్డి గురు స్వామి, గురుస్వాములు,సన్నిధానం స్వాములు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు.

## కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు



మంథని( ప్రశ్న న్యూస్) మంథని నియోజక వర్గం ముత్తారం మండలం ఖమ్మంపెల్లి, రంగయ్య పల్లె, గ్రామాలకు చెందిన తన్నీరు రాజేశం సింగిల్ విండో మాజీ డైరెక్టర్ తిప్పని రాజేశం సీనియర్ నాయకులు,జాగరి రాజు వార్డ్ సభ్యులు కొట్టే రాజ్ కుమార్, అల్లం శ్రీకాంత్, తీర్థల శ్రీకాంత్, ఎగ్గాడి రవీందర్,పెట్టం రవీందర్,జంగం రమేష్, మేకల సంతోష్,బైరి అనిల్,సత్రం లింగేశం 50 మంది బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరిక.వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన ఏఐసీసీ సెక్రటరీ మాజీ ,మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని శాసనసభ్యులు దుద్ధిళ్ళ శ్రీధర్ బాబు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ,%ాజ% సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య,ఖమ్మం పెల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బగ్గని మొగిలి, ఉపాధ్యక్షుడు సోమిశెట్టి శ్రీనివాస్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమార్ స్వామి,ముత్తారం మండల జనరల్ సెక్రటరీ కొలిపాక శంకర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్,బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు సోమిశెట్టి నారాయణ, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇటుకల రమేష్ ,వార్డ్ సభ్యులు ఆర్సం రవీందర్, సీనియర్ నాయకులు కోల విజయ్,బగ్గని శీను,రాజ సమ్మయ్య,తీర్థాల సురేందర్, పెద్ది లక్ష్మయ్య,చింతం రాజేశం, మేకల లక్ష్మీ రాజ్యం , ,పెట్టేం శంకర్, వేల్పుల రమేశ్, అక్కపాక సతీశ్, చొప్పరి శ్రీకాంత్, జాగరి సమ్మయ్య,పెట్టేం స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన టీపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్

## టీపిసిసి రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి.

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ మండలంలో తూ జలాల్పూర్ గ్రామంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన టిపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా గ్రామంలో గడప గడపకు తిరుగుతు తెలంగాణ ఇచ్చినా తల్లి సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారంటీలు..మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం,చేయూత పథకాల పై ప్రచారం చేయటం జరిగింది.. గ్రామంలోని ముధిరాజ్ సంఘం నాయకులు యదయ్య ముధిరాజ్ కంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.అక్కలు, చెల్లెలు,అన్నలు తమ్ముళ్లు, అమ్మాల రా ఒక్కసారి ఆలోచించండి..రెండు సార్లు మోస పూరిత వాగ్దానాలు తో 10 ఏండ్లు పాలించి మన బతుకులు, పిల్లల బతుకులు నాశనం చేసిన ఈ దాగా కొరు మాయల ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దించక పోతే రానున్న రోజులు అన్ని రజా కారుల రాజ్యం అయిద్ది ..ఇక మన బతుకులు బానిస బతుకులే...ఆలోచన చేయండి..మన బతుకులు బాగు పడలే..కనీసం మన కన్న బిడ్డల బతుకులు బాగు పడాలంటే ...కాంగ్రెస్ కు ఓటు వేయండి...తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించండి..ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చింది కాంగ్రెస్...108 ను



ప్రవేశ పెట్టింది కాంగ్రెస్.పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇచ్చింది కాంగ్రెస్. ఆరోగ్య శ్రీ నీ అమలులోకి తెచ్చింది కాంగ్రెస్.పేద ప్రజలకు ఇండ్లు కట్టించింది కాంగ్రెస్.ప్రజలారా ఇప్పటికైనా ఆలోచించిఈ ఎన్నికలలో మనకు మోసం చేసిన పార్టీలకు తగిన విధంగా గుణపాఠం చెప్పాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సుజాత నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేశ్ నాయక్ నర్సాపూర్ మండల్ మహిళా అధ్యక్షులు వినోద మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం ముదిరాజ్ హత్నూర మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం నర్సాపూర్ నియోజకవర్గం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు చార్ల



అంజనేయులు నర్సాపూర్ మండల ఉపాధ్యక్షులు నర్సింలు జాతీయ మాల మహానది జిల్లా అధ్యక్షులు నరేష్ నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సందీప్ ఎన్ ఎస్ యు ఐ మనిదీప్ నర్సాపూర్ మండల యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్ కుమార్ నర్సాపూర్ మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ఆంజనేయులు నర్సింగరావు రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ భరత్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ సుదీర్ గౌడ్ మెదక్ జిల్లా యుత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ గౌడ్ తుజల్ పూర్ గ్రామ అధ్యక్షులు అనిల్ నవీన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తుల ఉమను వేములవాడలో భారీ మెజారిటీతో గెలిపిస్తాం

## : కొంగల పాండు



ఓయూ(ప్రశ్న న్యూస్)తుల ఉమను వేములవాడలో భారీ మెజారిటీతో గెలిపిస్తామని, కురుమజాతి బిడ్డలకు టికెట్స్ ఇచ్చి, తమని గౌరవించిన పార్టీలకే తమ మద్దతు ఉంటదని ఓయూ కురుమ విద్యార్థి నాయకుడు, ఓయూ జేఏసీ నాయకుడు కొంగుల పాండు పేర్కొన్నారు. సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద కురుమ విద్యార్థి నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజకీయంగా, ఆర్థికంగా కురుమలు వెనకబడిపోయారన్నారు. రాబోయే ఎన్నికల్లో కురుమలకు ఏ పార్టీ టికెట్లు కేటాయిస్తే ఆ పార్టీ కే తమ మద్దతు ఉంటుందని చెప్పారు. నాయకులకు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తమకు రెండు సీట్లు ఇచ్చిందన్నారు. అలాగే బీజేపీ పార్టీ భారీ ఎత్తున సీట్లు ఇవ్వబోతుందని చెప్పారు. అందులో భాగంగా వేములవాడ నుండి బరిలో దిగుతున్న తుల ఉమ ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కొంగల పాండు,పర్వతాలు, మహేష్ ,అజిత్ యాదవ్ ,వినయ్, గట్టయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ట్రైలర్ మాత్రమే

## అసలు సినిమా తెరపైకి తెస్తే కేసీఆర్ ప్రచారంలో ఉండడం అనుమానమే

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

## విలేకరుల సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో కోసం ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తే,కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను సీఎం కేసీఆర్ ఆమోదించారని, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆర్థిక వనరులను దృష్టిలో ఉంచుకుని 2014లో పెన్షన్ రూ.1000 ఇస్తామని అన్ని పార్టీలు హామీ ఇచ్చాయి. 2018లో పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలని రాయికల్లో జరిగిన ఓ సమావేశంలో పెన్షన్ రూ. 2000 ఇస్తామని తాను ప్రతిపాదించానని, అప్పటి మంత్రి కేటీఆర్ రూ.2000 పెన్షన్ ఎక్కడి నుండి ఇస్తారంటూ ఎద్దేవా చేసి, చివరికి కాంగ్రెస్ చూపిన బాటలో నడిచి పెన్షన్ రూ.2016 ఇస్తామన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నిరుద్యోగ భృతి రూ.3000 ఇస్తామంటే బీఆర్ఎస్ రూ.30016 ఇస్తామన్నారు. ఉద్యోగ విరమణ వయసు 60ఏళ్లకు పెంచుతామంటే వాళ్లు 61 ఏళ్లు అన్నారు. పెన్షన్ వయసు 58 ఏళ్లు అంటే వాళ్లు 57ఏళ్లు అన్నారు. కాంగ్రెస్ ప్రస్తుతం రూ.500లకు సిలిండర్ అంటే రూ.400 అంటున్నారు. అధికారంలో ఉండి కూడా ఇన్నాళ్ల నుండి సిలిండర్ 400 లకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పాలనలో కేంద్రం సిలిండర్ ధర పెంచితే మహిళలపై భారం పడకూడదని వైఎస్సార్ రాయితీ కల్పించి, సిలిండర్ భారం సామాన్యులపై పడకుండా ఆదుకున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు కేసీఆర్ రాజముద్ర వేశారు. 2004-2014 మధ్య అర్హత ప్రాతిపదికన కుల,మతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా ఇల్లు కేటాయించామని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్లలో ఇల్లు కట్టుకునేందుకు ఒక్కరికైనా ఒక గుంట జాగా ఇచ్చారా అని కెసిఆర్ ను నిలదీశారు. జగిత్యాలలో కాంగ్రెస్ పాలనలో సేకరించిన భూమి లోనే నేడు డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించారని అన్నారు.వ్యవసాయ పెట్టుబడిని, పెరుగుతున్న ధరలను పరిగణలోకి తీసుకొని రైతు బంధు రూ.15000 ఇస్తామంటే కాంగ్రెస్ చెప్పింది నిజమే,మేము కూడా మెల్లగా ఇస్తామంటున్నారని అన్నారు. 2013-14లో తెలంగాణ ప్రాంత బడ్జెట్ 60వేల కోట్లు, ప్రస్తుతం 4లక్షల కోట్ల బడ్జెట్,వరి ధాన్యానికి అదనంగా మద్దతు ధర రూ.500 చత్తీస్గఢ్లో అమలు చేస్తున్నాం. సిలిండర్ రూ.500లకే రాజస్తాన్లో ఇస్తున్నాం. ఇల్లు లేని నిరుపేద వర్గాలకు ఇల్లు నిర్మించడం కాంగ్రెస్ ఆలోచన విధానం. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ గృహాలు నిర్మించినం. అర్హత ప్రాతిపదికన ఇల్లు లేనివారందరికి ఇల్లు కేటాయించినం. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు వయసుతో నిమిత్తం లేకుండ ప్రతి నెలా రూ.2500 ఇస్తామని కాంగ్రెస్ చెబితే మేము కూడా రూ.3000 ఇస్తామని కాంగ్రెస్ గ్యారంటీలకు కేసీఆర్ ఆమోద ముద్ర వేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సమిధలైన నిరుద్యోగ, యువత, ఉద్యోగస్తుల గురించి బీ ఆర్ ఎస్ మేనిఫెస్టో లో ఒక్క మాటా అయినా చెప్పారా,జాబ్ క్యాలెండర్ ప్రకటించారా, నిరుద్యోగ భృతిపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. నిరుద్యోగ యువత ఆత్మస్థైర్యం దెబ్బతీసేలా మంత్రి కేటీఆర్ మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉద్యోగస్తులు ఓపీఎస్ కావాలని ఉద్యమిస్తుంటే పదేళ్ల నుండి నిద్రపోయి ఇప్పుడు పరిశీలించటానికి కమిటీ వేస్తారట, అని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రాష్ట్రల్లో ఓపీఎస్ పునఃరుద్ధరిస్తామని చెప్పి, కార్యచరణసైతం ప్రారంభించామని అన్నారు. సామాజిక తెలంగాణ నిర్మాణం దిశగా కాంగ్రెస్ కృషి చేస్తుంది. రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు రాహుల్ గాంధీ క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు.షుగర్ ఫ్యాక్టరీ మూత పడడానికి కారణం ఏమిటీ, పసుపు రైతులకు ఏవిధంగా గిట్టుబాటు ధర కల్పించాలి. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం ప్రధానం. గిట్టుబాటు ధర రూ.15000 ఇచ్చే దిశగా అడుగులు వేస్తున్నాం.గతంలో క్వింటాల్ పసుపునకు తులం బంగారం వచ్చేది.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోపాటు కాంగ్రెస్ పాలనలోనే సామాజిక తెలంగాణ నిర్మాణంతోనే ఉద్యమ ఆకాంక్షలు నెరవేరుతాయి. మౌలిక వసతులు కల్పించడంపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం. ఆరు గ్యారంటీలతో పాటు మేనిఫెస్టో రూపొందిస్తున్నాం. జగిత్యాల జిల్లా కేంద్రంలో 20న రాహుల్ గాంధీ పర్యటన ఉంటుందని ఏఐసీసీ కార్యదర్శి తెలిపారు. తెలంగాణలో నూరుశాతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు ఇచ్చి, ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏర్పడబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన

## ఆంజనేయులు గౌడ్,రాజిరెడ్డి రవీందర్ రెడ్డి,



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి మండలంలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు కాంగ్రెస్ నాయకులు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా టీపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మరియు పథకాలను ఈ సమావేశం ద్వారా తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ హయాంలో గతంలో సునీత లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ సునీత లక్ష్మారెడ్డి పై నమ్మకంతో ఎన్నో ఉన్నత పదవులను అప్పగించించమని స్వార్థంతో డబ్బులకు ఆశపడి అ పార్టీ ఈ పార్టీ అంటు వేరొక పార్టీలోకి చేరారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎ రోజు కూడా కాంగ్రెస్ పార్టీ నీ విడలేరు కాంగ్రెస్ పార్టీ జెండాను విడాలేరు,డబ్బులకోసం పదవులకోసం ఆశించకుండా అవసరమైతే పదవులు త్యాగాలు చేసిమరీనడిపించుకుంటున్నటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసరమైన పనులకు వెళ్ళేటప్పుడు, నగదును వెంట తీసుకుని వెళ్లవలసిన పరిస్థితి వచ్చినప్పుడు సరైన ఆధారాలు వెంట తీసుకుని వెళ్లాలలి..!!

## జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



మెదక్ ప్రతినిధి )ప్రశ్న న్యూస్) సార్వత్రిక ఎన్నికలు 2023 నియమావళిలో అమలులో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గ దౌల్తాబాద్ లో ఎఫ్ ఎస్ టి . టీం లు చేస్తున్న తనిఖీలను ,హాత్నూర మండలం , చందాపుర్ గ్రామం లోని 236 పోలింగ్ స్టేషన్ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎక్కువ నగదు తో ప్రయాణ చేయవద్దని తెలిపారు , అత్యవసరమైతే ఆధారాలు వెంట తీసుకువెళ్లాలని అన్నారు . 50 వేల నుంచి 10 లక్షల లోపు నగదు ,పట్టుబడితే ఐ టి ఓ సి కార్యాలయం లో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ లో సరైన ధృవ పాత్రలు సమర్పించి , ఎన్నికలకు సంబంధం లేని ఆధారాలు చూపించి , విచారణ అనంతరం తిరిగి పొందవచ్చని అన్నారు .ఎటు వంటి అదరలులేని నగదు దొరికితే సిజ్ చేయాలని తెలిపారు.10 లక్షల పైన నగదు తనిఖీ లో పట్టుపడితే ఆదాయ శాఖ కు తెలియజేస్తం అని అన్నారు . ఓటు వేయదుకానికి పోలింగ్ కేంద్రా వరకు నడవలేవివారిని స్థితి లో వున్నా ,80 సంవత్సరాల పైబడిన వృద్ధులకు , వికలాంగులకు ను ఇంటి నుండే ఓటు హక్కు సౌకర్యము కల్పించాలని అన్నారు.పోలింగ్ స్టేషన్లకు వచ్చి ఓటు వేయాలని ఆసక్తి ఉన్నవారికి పిఎస్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. పిఎస్ లలో పిడబ్ల్యుడి ఓటర్ల కొరకు వీల్ చైర్లు ర్యాంపులు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు . వికలాంగులకు సదరన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని అన్నారు.జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ టీం, పి డి.డి ఆర్ డి ఏ శ్రీనివాస్. నెం: 9281484100, జిల్లా అడిట్ అధికారి, జి . రమేష్ . నెం :9948213828, జిల్లా ట్రెజరీ అధికారి చిన్న సాయిలు, నెం: 7799934150. ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు , ఎన్నికలసంబంధిత అధికారులుతదితరులు పాల్గొన్నారు

# సీఫెల్ కాలనీలో ఘనంగా జరిగిన ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) సీఫెల్ కాలనీ శ్రీ సిద్ది వినాయక దేవాలయం వద్ద కాలనీ మహిళలు ఎంగిలి పూల బతుకమ్మను ఘనంగా జరుపుకున్నారు. కాలనీలో గల మహిళలు, పిల్లలు పెద్ద



సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆడారు. సత్యవాణి, వనమాల, సీఫెల్ కాలనీ సంక్షేమ సంఘం సీఫెల్ కాలనీ శ్రీ వినాయక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు చేసారు.

# మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి హఠాన్మరణం..!

## సత్యవతి మృతి పట్ల సంతాపం తెలిపిన..చిలుకూరి రమేష్.



జూలూరుపాడు (ప్రజా ప్రశ్న) మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకురాలు శ్రీమతి కుంజా సత్యవతి హఠాన్మరణం పట్ల బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ సంతాపం వ్యక్తం చేశారు. కుంజా సత్యవతి గిరిజనుల అభివృద్ధి కోసం ఎప్పుడూ తపనపడే మహా నాయకురాలని. ఏ చిన్న అవకాశం వచ్చినా ప్రజాసంక్షేమ విషయంలో తన వాణిని బలంగా వినిపించేవారని రమేష్ అన్నారు. ఎన్నికల కోసం క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనితీరును ఆమె వివరించారని రమేష్ తెలిపారు ఇంతలోనే ఇలాంటి దిగ్భ్రాంతికరమైన వార్త వినాల్సి వస్తుందని అనుకోలేదన్నారు. సత్యవతి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ. వారి కుటుంబసభ్యులకు రమేష్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సిఎం కేసిఆర్ చేతులు మీదుగా "బీ ఫాం"అందుకున్న లాస్యనందిత



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో మొన్న మొదటి విడతలో "51"మంది అభ్యర్థులకు "బీ ఫాం"లు అందజేసిన విషయం విదితమే.నిన్న ప్రగతి భవన్లో రెండో విడతలో భాగంగా మరికొంతల్దికి "బీఫాం"లుఅందజేసిన గులాబీ బాస్ సిఎం కేసిఆర్. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం అభ్యర్థి లాస్యనందిత, దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న సతీమణి జి.గీత కలిసి భారసావ్యవస్థాపకులు, అధ్యక్షుడు,సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతులు మీదుగా"బీఫాం"అందుకున్నారు.అలాగే సిఎం కేసిఆర్ అభినందనలు తెలుపుతూ, ప్రజలకి మరింత చేరువై, పార్టీ సంక్షేమ పథకాలువివరిస్తూ ప్రచారం చేయాలన్నారు.అలాగే దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న నాకు ఆప్తులు, చాలా మంచి వ్యక్తి, రేపటి ఎన్నికల్లోభారీ మెజారిటీతో విజయం సాధించాలని అభ్యర్థిని సిఎం కేసిఆర్ దీవించినట్లు సమాచారం.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

**బిఆర్ఎస్ కాపీ మ్యానిఫెస్టో చూసి ఆ పార్టీ కార్యకర్తలే నవ్వుకుంటున్నారు**

**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో, కొత్తగూడెం నియోజికవర్గంలో కాంగ్రెస్ గెలుస్తుందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఆశాభావం వ్యక్తంచేశారు. దీనికోసం కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోరారు. పార్టీ కార్యకర్తలకి ఏ ఇబ్బంది వచ్చిన అధిష్టానం పార్టీ నాయకులు అండగా ఉంటారని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 పథకాలు బిఆర్ఎస్ పార్టీ వెన్నులో వణుకు తెప్పిస్తుందని ఆ పార్టీ నాయకుడు కేసీఆర్ ఏ మాత్రం సిగ్గుపడకుండా కాంగ్రెస్ పథకాలను మార్చుకొని బిఆర్ఎస్ మ్యానిఫెస్టో అంటూ ప్రకటించడం చూస్తుంటే అధికార పార్టీలో ఓటమి భయం స్పష్టంగా కనపడుతుందన్నారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయని కేసీఆర్ ఇప్పుడు కొత్తగా ఇచ్చిన హామీలు ఇవ్వడం చూసి తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని నాగా సీతారాములు విమర్శించారు.

# జగిత్యాలలో కారు జోరు ప్రతిపక్షాలు బేజారు



జగిత్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల నియోజకవర్గం లో భారత రాష్ట్ర సమితి నాయకులు రెట్టింపు ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ నిబద్ధతతో ముందుకు సాగుతున్నారు ఎప్పుడు ప్రజల మధ్యలో ఉండే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మరోసారి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కానీ దళిత బంధు గృహలక్ష్మి పథకాలు సంపూర్ణంగా అమలు కాకపోవడంతో ప్రజల్లో కొద్దిగా అసంతృప్తి ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ సంజయ్ కుమార్ మంచితనం ముందు ఇవేమీ ప్రభావితం చేయలేవని పలువురు ఆశ భావ వ్యక్తం చేశారు.కొందరికే పరిమితమైన బి అర్ ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్ అనేకమంది కార్యకర్తలు సర్పంచులు, అసంతృప్తిగా ఉన్నారని ప్రతిపక్షాల ప్రచారాలు చేస్తున్నప్పటినీకార్యకర్తలకు కడుపులో పెట్టుకొని కాపాడుకునేఆయనకు అందరూ కృతజ్ఞతతో పనిచేస్తారని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, రాయికల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేసి , విద్య వ్యాప్తికి కృషి చేసిన కృషి అభినందనీయమని మిషన్ భగీరథ మిషన్ కాకతీయ పథకాల ద్వారా పచ్చని పంటలు సురక్షిత త్రాగునీరు, రైతు బంధు రైతు భీమా రైతు ఋణా మాపి పథకాలతో రైతుల అభివృద్ధి పథంలో తీసుకెళ్తూముఖ్యమంత్రి సహాయ నిధి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రోడ్లు భవనాల నిర్మాణం డబుల్ బెడ్ రూమ్ నిర్మాణంఅనుక్షణం అనునిత్యం ప్రభుత్వ పథకాల ప్రజా సంక్షేమ ప్రభంజన పథం డాక్టర్ సంజయ్ గెలుపు బాటల ప్రజా ఆశీర్వాదం మరల ఆయనకే లభించాలని వేల గొంతులు శబ్దం శంఖరావమై విజయం వరించును అని ఆయన అభిమానులు సైతం అభిలాషిస్తున్నారు.

## రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఘనంగా దేవి నవరాత్రులు



అమీర్ పేట్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రంలోని శ్రీ రేణుకాఎల్లమ్మ తల్లి ఆలయంలో దేవి నవరాత్రులను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని శాంత్ కుమార్ సావంత్ తెలిపారు. ఆలయ పూజారి అనిల్ ఆద్వర్యంలో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలను శాస్రోక్తంగా నిర్వహిస్తు, అమ్మవారిని ప్రతి రోజు ఒక అవతారం అలంకరణలో విశేష పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉత్సవాలలో తమ కార్యాలయ సిబ్బందితో పాటు బయటి వారు అధిక సంఖ్యలో పాల్గోంటుండగా ఈ నవరాత్రుల కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగడం సంతోషంగా ఉందని తెలిపారు. వచ్చే ఆదివారం 22వ తేదీన ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం అన్నప్రసాధ వితరణ కార్యక్రమం జరప నిర్ణయించామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని తీర్థ ప్రసాధాలను స్వీకరించి దుర్గాదేవి కృపకు పాత్రులవ్వాలని కోరారు.

# ఏమిటి వివక్ష ?ఎవరి కోసం అక్షయపాత్ర ? కిషన్ మాదిగ.

**మాదిగలను చూసి ఓర్వలేని జాతీయ పార్టీల గోరీ కడుతాం కిషన్ మాదిగ.**

**మాదిగలపై వివక్షను ప్రదర్శిస్తున్న రాజకీయ పార్టీలు.**

**గత కొన్నేళ్లుగా వర్గీకరణపై పోరాడుతున్న మాదిగ బిడ్డలు.**

**జాతి కోసం అహర్నిశలు కష్టపడుతున్న కృష్ణన్న**

**పగిలిన పాదాలతో పాదయాత్ర చేస్తూ భావితరాల బంగారు భవిష్యత్తుకై ఈ పోరాటం.**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) మాదిగల పట్ల మరోసారి జాతీయ పార్టీలు మోసం చేశాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఎస్సీ రిజర్వేషన్ (71)సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్ ఇటుక కిషన్ మాదిగ.దేశానికి స్వాతంత్ర్య వచ్చిన తర్వాత 1957 నుంచి ఎన్నికలు నిర్వహించిన ఎన్నికల అధికారులు.గడిచిన పదేళ్లల్లో జనరల్ గా ఉన్న నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ గా మారింది.1967 నుంచి మొదలు కొని ఇప్పటి వరకు ఎస్సీ మాదిగ సామాజానికి చెందిన ఎమ్మెల్యేలు నాలుగురు సేవలందించారు.ఒకరు మాత్రం ఎస్సీ అర్వమాల సామాజానికి చెందిన వారు.మరో ఇద్దరు మాత్రం ఎస్సీ మాల సామాజికం . అందులో ఒకరు ఒకసారి,మరోనేత అత్యధికంగా ఐదు సార్లు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గానికి సేవలందించిన దివంగత నేత జీ.సాయన్న.ఇలా మాదిగల ఉనికికే ప్రశ్నార్థకంగా మారాయి పార్టీల వివక్ష.ప్రస్తుతం 2023 సార్వత్రిక ఎన్నికల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న బిఆరెఎస్ అభ్యర్థి(ఎస్సీ మాల)దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్యనందితను పేరు ఖరారు చేశారు సిఎం కేసిఆర్.ఇక మరో జాతీయ పార్టీ కాంగ్రెస్ వాగ్గేయకారుడు, తెలంగాణ పోరులో కీలకమైన వ్యక్తులు దివంగత గద్దర్ కూతురుకి (ఎస్సీ మాల)కేటాయించడం.మరో విశ్వసనీయ సమాచారంబిజెపి నుంచి మాజీ జౌళి శాఖ మంత్రి శంకర్రావు కూతురు సుస్మిత(ఎస్సీ మాల)పేరును ఖరారు చేస్తున్నట్లు సమాచారం.ఇలా ఏ పార్టీ చూసిన మాలలకే ప్రాధాన్యత ఇవ్వడం, మాదిగలను తక్కువ చేయడం సరైన సాంప్రదాయం కాదన్నారు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఇన్చార్జ్ ఇటుక కిషన్ మాదిగ.సియస్టీ లో మాదిగ సామాజిక ఓటర్లు సుమారు నలభై వేలు పైచిలుకు, ఎస్సీ మాల,అర్వమాల కలిసి ఇరవై ఐదు వేలు పైచిలుకు ఉంటారు. ఎస్సీ రిజర్వుడ్ స్థానమైన మాదిగలకు జాతీయ పార్టీలు సీట్లు కేటాయించడంలో చిన్న చూపు చూస్తున్నారని, రేపు జరగబోయే ఎన్నికల్లో మాదిగ ఓటర్లను చైతన్యవంతులను చేసి మూడు పార్టీలకు గోరీగడుతాం.ఒకవేళ ఏ పార్టీ అయినా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మాదిగలకున్యాయం చేస్తే ఆ పార్టీకే జాతి బిడ్డలు కానుక ఇస్తారు. తగిన ప్రాధాన్యతఇవ్వని పార్టీలు మూల్యం చెల్లించాల్సిందే.రేపట్నించి నియోజకవర్గంలో మాదిగలను తక్కువ చేసి చూస్తున్న పార్టీలపై ప్రజలకు వివరిస్తామని కంటోన్మెంట్ ఇంచార్జ్ ఇటిక కిషన్ మాదిగ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అజిత్ కల్యాణ్ వాల్మీకి, బ్యాగరి నరసింహ,మంద మధుకర్ మాదిగ,చింతల చెరువు అంజమ్మ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక గ్రామంలో బిజెపి లో భారీ చేరికలు



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలో నిజాంబాద్ రూరల్ ఇన్చార్జి దినేష్ కులాచారి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దినేష్ కులచారి వారితో మాట్లాడుతూ ఈ యొక్క రెండు నెలలు మనం నిద్ర లేకుండా పని చేయాలి అంటే ఎప్పుడు చూసినా ప్రజల మధ్య ఉండాలి ప్రజల కొరకు పనిచేయాలి ప్రజల కోసం మనం పాటుపడాలి ప్రజలంటే ఎవరో కాదు నీ చుట్టూ ఉన్న పదిమంది ఆ పదిమందిని కాపాడు నిన్ను వారు కాపాడుతారు, ఎమ్మెల్యే కాంసెన్సీ కి నీళ్లు తేకుంటే ఓట్లు అడగా అన్నాడు అయినా తేలేదు ఓట్లు అడగడానికి వస్తున్నాడు మీరే గమనించండి చెప్పేది ఒకడు చేసేది ఒకరు ఇలా కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రులకే విలువలేదు ఎమ్మెల్యేకి ఏం విలువ ఉంటుంది అందుకే మన భారతీయ జనతా పార్టీని ఒక్కసారి గెలిపించండి ప్రజా స్కీములు ఏవైతే ఉన్నాయో అన్ని సజావుగా సాగిస్తాం కేంద్రంతో సయోధ్యగా ఉండి నిధుల వరద పారిస్తాను అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం అని ఆయన అన్నారు.సకలజనుల సమ్మె చేసి ఎన్నో మంది ప్రాణాలు పోగొట్టుకొని తెచ్చుకున్న తెలంగాణకు పట్టుకున్న శని ఈ కేసీఆర్ ఈ కేసీఆర్ ని సాగనంపి అభివృద్ధిని గెలిపించండిబిజెపి చేసింది ఏంది అంటే గత మూడు సంవత్సరాల నుండి ఉచిత బియ్యం ఆ బియ్యం ఉడకడానికి సిలిండర్లు బాత్రూములకు నిదులు ఇచ్చింది, మోరికి నీళ్లు, బల్బులు ఇచ్చింది. బీజేపీ ఈ కార్యక్రమంలో ఓబిసి జనరల్ సెక్రెటరీగా వేముల గణేష్ గౌడ్ బిజెపి పార్టీలోకి సుమారు 20 మంది జాయిన్ అయ్యారు లొడియా గోవింద్, వేముల ప్రభాకర్, పట్టేపురం శోభన్ గౌడ్, వేముల విజేందర్ గౌడ్, దుమాల శేఖర్, మాలవత్ శీను, ఎర్రోళ్ల విజయ్, కోరట్పల్లి నారాయణ తదితరులు పార్టీలో దినేష్ కులచారి ఆధ్వర్యంలో చేరుకున్నారు వారు మాట్లాడుతూ ఎక్కడ చూసినా బిజెపి చేసిన పనులు ఉన్నాయి అందుకే మా ఊరు అభివృద్ధి చెందానంటే నేను బిజెపిలో ఉండాలి అనుకొని స్వతంత్రంగా ఎవరి ఒత్తులు లేకుండా చేరానని అన్నారు ఓబిసి జనరల్ సెక్రెటరీగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల అధ్యక్షుడు లోలం గంగారెడ్డి, నరేష్ గౌడ్, రాజేందర్ గౌడ్, సదానందం గౌడ్, సరిచేంద్, కార్తీక్, కచ్చకాయల గంగాధర్,మేతరి నారాయణ. తదితరులు,

## యువత ఈ రోజుల్లో ఎక్కువగా స్వయం ఉపాధి వైపే అడుగులు

**శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ వెల్లడి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)యువత ఈ రోజుల్లో ఎక్కువగా స్వయం ఉపాధి వైపే వడివడిగా అడుగులు వేస్తున్నారని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ అన్నారు. సోమవారం లింగంపల్లి డివిజన్ బాపునగర్ లో ఎన్ ఎన్ రెడ్డి టెక్స్ టైల్స్,(మేన్స్ బోటిక్ )ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచాలామంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి పుస్తకాలతో కుస్తీలు పడుతున్న పరిస్థితి మనం చూస్తూనే ఉన్నామన్నారు.

కానీ కొందరు యువకులుఅ%శీ%దుకు భిన్నంగా స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ తమతో పాటు మరికొంతమందికి ఉపాధి కూడా చూపించే విధంగా ఆలోచిస్తున్నారని చెప్పారు. యువత ఎప్పుడైతే స్వయం ఉపాధి వైపు ఆలోచించడం మొదలు పెడతారో వారి ఆర్థిక అభివృద్ధి కూడా పెరుగుతూ వస్తుందని వివరించారు. అలాంటి వారికి ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలు ఎంతో ప్రోత్సాహకంగా నిలుస్థాయి కానీ ప్రభుత్వం స్వయం ఉపాధి చేసుకోవాలనే వారికీ సబ్సిడీ రుణాలు అందియడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమం షాప్ యజమాని కే ఏస్ రెడ్డి, నాయకులు రాములు గౌడ్,బేరి రాంచందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల టరోల్ ట్రైనింగ్ డబ్బులు కొట్టేసిన ఎంఈఓ1 ను సస్పెండ్ చేయాలి

- జగనన్న విద్యా కానుక ట్రాన్స్ పోర్ట్ డబ్బులు నాలుగు లక్షలు స్వాహా
- ఈ అవినీతిలో డిఈఓ కి సంబంధం ఉందా
- విద్యార్థి సంఘాల ప్రశ్న

**ఎమ్మిగనూరు** స్పందన కార్యక్రమంలో విద్యార్థి సంఘల ఆధ్వర్యంలో తాసిల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు ఖాజా, కృష్ణ,ఆఫ్రిది, రఘునాథ్ మాట్లాడుతూ ఎమ్మిగనూర్ మరియు కౌతాళం మండలాల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ )గా పని చేస్తున్న ఆంజనేయులు ప్రభుత్వ ఉపాధ్యాయుల టెరల్ ట్రైనింగ్కు సంబంధించిన టి ఏ, డి ఏ లు ఇవ్వకుండా లక్షలు స్వాహా చేశారని దీనిపై ప్రభుత్వ ఉపాధ్యాయులు జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ, ఆర్జెడి గారికి ఫిర్యాదు చేసిన తర్వాత నా దగ్గర ఇప్పుడు డబ్బులు లేవు ఉన్నప్పుడు ఇస్తానని చెప్పి పట్టించుకోవడం లేదని అన్నారు జగనన్న విద్య కానుకకు సంబంధించి రవాణా ఖర్చులకు ఎమ్మిగనూర్ మరియు కౌతాళం మండలాలకు సంబంధించి సుమారు నాలుగు లక్షలు స్వాహా చేసి తిరిగి రవాణా ఖర్చులకు ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుల నుంచి వసూలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు పట్టణంలోని కార్పొరేట్ ప్రైవేట్ వత్తాసు పలుకుతూన్నా డిఇఓ చర్యలు మాత్రం శూన్యమని ఈ అవినీతిలో డిఇఓ కూడా వాటా అన్నారు ఇకనైనా అధికారులు స్పందించి ఎంఈఓ సస్పెండ్ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రాఘవేంద్ర రామన్న పాల్గొన్నారు

## నిరుపేద దళితులకు మిగులు భూములను పంపిణీ చేయాలి

**తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం రోజున కెవిపిఎస్,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తుగ్గలిలో ఉన్న నిరుపేద దళితులకు మిగులు భూములను పంపిణీ చేయాలని వారు ధర్నాను నిర్వహించారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గిత్తిరి రమేష్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ అధ్యక్షులు శ్రీరాములు, కార్యదర్శి రంగరాజు మాట్లాడుతూ దళితులకు భూ పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వము పూర్తిగా విపలమైందన్నారు.ఏమీ లేని నిరుపేద దళితులకు తక్షణమే భూములను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.దళితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఒక పక్క ప్రభుత్వం చెబుతున్నప్పటికీ,చాలా గ్రామాలలో మాత్రం దళితులకు భూ పంపిణీ జరగలేదన్నారు.మండల కేంద్రమైన తుగ్గలిలోని దళితులు చాలామంది ప్రభుత్వ భూ పంపిణీకి నోచుకోలేదన్నారు.అటువంటి వారిని గుర్తించి తక్షణమే భూ పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎస్సీ కాలనీలో స్మశాన వాటిక లేకపోవడంతో ఎస్సీలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని,వెంటనే తుగ్గలిలో స్మశాన వాటికను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం వారు తుగ్గలి తహసిల్దార్ రవి కు వినతిపత్రాన్ని అందించి సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు.దళితులకు కల్పించిన చట్టాలు ప్రభుత్వం అమలు పరచడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దళితులకు ప్రభుత్వ భూమిని పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఈశ్వరప్ప,బెన్ని, శివశంకర్,ఆంజనయ్య,దళిత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ చేసేందుకే బీజేపీకి అభ్యర్థులు లేరు

సిద్దిపేట (ప్రశ్న న్యూస్) కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలంగాణకు వచ్చి ఎక్కువగా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ నేత, మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. సోమవారం ఆయన సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణకు హక్కుగా రావాల్సిన నిధుల్ని బీజేపీ ఆపేసి, అభివృద్ధిని అడ్డుకుందని ఆరోపించారు. తెలంగాణకు ఆ పార్టీ చేసిన ఒక రూపాయి అభివృద్ధి చూపించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆ పార్టీకి అభ్యర్థులే లేరన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి నేతలు అసెంబ్లీకి పోటీ చేయం ఎంపీకి చేస్తామంటూ తప్పించుకుంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ పథకాలను కాపీ కొట్టిందని, అలాంటిది ఇక్కడ అభివృద్ధి జరగలేదని ఎలా అంటారని ప్రశ్నించారు. తెలంగాణ పేరు లేకుండా కేంద్రం ఒక అవార్డు ఇవ్వని పరిస్థితి ఉందని, తెలంగాణలో అభివృద్ధి జరగకుంటే ఢిల్లీలో తెలంగాణకు అవార్డులు ఎందుకు ఇచ్చారన్నారు. పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ సంక్షేమాన్ని, అభివృద్ధిని పొగిడిన ప్రధాని మోదీ రాజకీయం కోసం గల్లీలో మాత్రం తిడుతున్నారన్నారు. సాక్షాత్తు మోదీ పార్లమెంటులో కేసీఆర్ ఎప్పుడు ఢిల్లీకి వచ్చిన నీళ్ల గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి అడుగుతారని చెప్పారన్నారు.తెలంగాణ పథకాలను తమ మేనిఫెస్టోలో పెట్టుకొని ఎన్నికలకు వెళ్లాల్సిన పరిస్థితి ఇతర రాష్ట్రాల్లో నెలకొందన్నారు. తెలంగాణ ఆచరిస్తది దేశం అనుసరిస్తది అన్న విధంగా మారిందన్నారు. సీట్లు కావాలంటే ఢిల్లీకే పోవాలి.. పదవులు కావాలంటే ఢిల్లీకి పోవాలి ఆఖరికి ఓట్లు కావాలంటే కూడా ఢిల్లీ నుంచి నాయకులు రావాల్సిన పరిస్థితి ఇక్కడ కాంగ్రెస్, బీజేపీలది అన్నారు. ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదివితే రాజ్‌నాథ్ సింగ్ నవ్వుల పాలవడంతప్ప మరేం లేదన్నారు. తెలంగాణ ఆదాయం పెంచి దానిని ప్రజలకు పంచడమే కేసీఆర్‌కు తెలుసునన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ రోజుకు ఒక స్కామ్‌తో కుదేలవుతుందని విమర్శించారు. ఒకసారి అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అడుగుతోందని, కానీ 11సార్లు అధికారామిచ్చినా ఏం చేయలేదన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో చేసిన అభివృద్ధి చూసి ప్రజలు కేసీఆర్‌ను గెలిపించుకోవాలన్నారు. మూడోసారి మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే అన్నారు.

## విశాఖ నుంచి త్వరలోనే పాలన

విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖలో పర్యటించారు. నగరంలోని రుషికొండలో ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడ ఉద్యోగులతో కొద్దిసేపు ముచ్చటించారు. త్వరలోనే విశాఖ నుంచి పాలన ప్రారంభమవుతుందని డిసెంబర్‌లోపు విశాఖకు మారతానని క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్, బెంగళూరు మాదిరిగా విశాఖలో కూడా మరిన్ని అవకాశాలు ఉంటాయన్నారు. వైజాగ్ ఎడ్యుకేషనల్ హబ్‌గా మారిందని ప్రతీ ఏడాది 15వేల మంది ఇంజనీర్లు తయారవుతున్నారన్నారు. ఏపీలోనే విశాఖ అతి పెద్ద నగరమని అంతర్జాతీయ విమానాశ్రయం, విస్తారమైన తీర ఈ ప్రాంతానికి సొంతం అన్నారు. విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ సంస్థలు వస్తున్నాయని ఒక్క ఫోన్ కాల్‌తో ఎలాంటి సదుపాయాలు కావాలన్నా కంపెనీలకు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఏపీలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

తాను కూడా త్వరలోనే విశాఖకు షిఫ్ట్ అవుతున్నానని స్పష్టం చేశారు. పరిపాలన విభాగం అంతా విశాఖకు మారుతుందని ఇక్కడి నుంచే పాలన కొనసాగిస్తామన్నారు. డిసెంబర్‌లోపు విశాఖకు మారతానని విశాఖ నుంచే పాలన కొనసాగిస్తామన్నారు. విశాఖ నగరానికి మంచి భవిష్యత్ ఉందని కలల నగరంగా అభివృద్ధి చెందబోతోందన్నారు. ఇన్ఫోసిస్ రాకతో విశాఖ మరింత వేగంగా వృద్ధి చెందుతుందని వారికి (ఇన్ఫోసిస్) అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. ఏపీలో హైబ్రీడ్ వర్కింగ్ మోడల్‌లో వెయ్యిమందికి ఉద్యోగావకాశాలు వస్తాయని తెలిపింది ఇన్ఫోసిస్ ఏపీలో ఐటీ నిపుణులకు కొదవలేదన్నారు ఆ సంస్థ ప్రతినిధులు.

### ఇన్ఫోసిస్ కార్యాలయం ప్రారంభం

విశాఖ రిషికొండలోని ఐటీ హిల్స్ లో ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని సోమవారం సీఎం జగన్ ప్రారంభించారు. ఈ క్రమంలో 4,160 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నట్లు తెలిపారు. తొలుత వెయ్యి మందికి ఉద్యోగాలు దక్కే అవకాశం ఉందని పేర్కొన్నారు. హైదరాబాద్, బెంగుళూరు మాదిరిగా విశాఖ ఐటీ హబ్ గా మారబోతుందని సీఎం తెలిపారు. ఇప్పటికే సాగర తీరం ఎడ్యుకేషన్ హబ్ గా మారిందన్నారు. విశాఖలో 8 యూనివర్శిటీలు, 4 మెడికల్ కాలేజీలు, 14 ఇంజినీరింగ్, 12 డిగ్రీ కాలేజీలు ఉన్నాయని, ప్రతీ ఏడాది 15 వేల మంది ఇంజినీర్లు తయారవుతున్నారని చెప్పారు.

### ఒక్క పోన్ కాల్ తోనే

ఏపీలో పెట్టుబడులు పెట్టే కంపెనీలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని సీఎం జగన్ స్పష్టం చేశారు. ఒక్క ఫోన్ కాల్ తో ఎలాంటి సదుపాయాలు కావాలన్నా కల్పిస్తానని హామీ ఇచ్చారు. విశాఖలో విస్తారంగా అవకాశాలున్నట్లు వెల్లడించారు.

### ఫార్మా యూనిట్స్ ప్రారంభం

విశాఖలో ఇన్ఫోసిస్ సెంటర్ ప్రారంభం అనంతరం సీఎం జగన్ పరవాడ సెజ్ లో ఫార్మా యూనిట్ ను ప్రారంభించారు. అలాగే 6 బీచ్ క్లీనింగ్ యంత్రాలను సైతం ప్రారంభించారు.

### అచ్యుతాపురంలోనూ

అచ్యుతాపురంలో లారస్ యూనిట్ 2ను సీఎం జగన్ ప్రారంభించారు. రూ.460 కోట్లతో ప్రారంభించిన ఈ యూనిట్ ద్వారా 1200 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయని సీఎం తెలిపారు. అలాగే లారస్ కు సంబంధించి మరో 2 కొత్త యూనిట్లకు సైతం సీఎం శంకుస్థాపన చేశారు. రూ.850 కోట్లతో కొత్తగా నిర్మించే ఈ యూనిట్ల ద్వారా మరో 800 మందికి ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు.

## తెలంగాణలో ఎన్నికల కళ

బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ మూడు పార్టీల మధ్య ప్రధానంగా పోటీ నెలకొంది. అయితే అభ్యర్థుల ప్రకటన, ప్రచారంలో బీఆర్ఎస్ ముందంజలో ఉంది. కాంగ్రెస్ తొలిజాబితాలో 55 టిక్కెట్లు ఖరారు చేసింది. బీజేపీలు ఇంకా అభ్యర్థులపై కసరత్తు చేస్తోంది. మరోవైపు కొన్ని నెలలుగా తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగినట్టు రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. బీజేపీని దాటి కాంగ్రెస్ రెండో స్థానంలో వచ్చేసినట్టు పలు సర్వేలు కూడా సూచిస్తున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలో గెలుపెవరిది అన్నది.. ఈసారి స్పష్టంగా అంచనా వేయలేకపోతున్నారు విశ్లేషకులు. బీఆర్ఎస్ హ్యాట్రిక్‌పై ఆశలు పెట్టుకున్నాం ఈసారి స్పష్టమైన మ్యాజిక్ ఫిగర్ రాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రెండో స్థానంలో ఉన్న కాంగ్రెస్ కూడా కేసీఆర్ మ్యాజిక్ ముందు నిలబడలేదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం మూడో స్థానంలో ఉన్న బీజేపీ గ్రాఫ్ పెరగడం కూడా అంత సులువు కాదన్న చర్చ జరుగుతోంది. ఈనేపథ్యంలో ఈసారి అధికారం చేపట్టబోయే పార్టీ ఏది అన్నది ఉత్కంఠగా మారింది.

### ముందు వరుసలో కేసీఆర్

ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, బీజేపీ కంటే సీఎం కేసీఆర్ ఎన్నికల క్షేత్రంలో ముందే ఉన్నారు. పార్టీ అభ్యర్థులను ముందుగానే ఖరారు చేసేశారు. 119 స్థానాలకు, 115 స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించారు. టికెట్లు రాని అసంతృప్తుల్లో కొందరు పార్టీలు మారిపోగాం మరికొందరిని అధిష్టానం బుజ్జగించింది. దీంతో పార్టీ టికెట్ల లొల్లి దాదాపుగా ఒక కొలిక్కివచ్చింది. మరోవైపు ప్రచారంలోనూ బీఆర్ఎస్ ముందే ఉంది. సీఎం కేసీఆర్ స్వల్ప అస్వస్థతతో ప్రజలకు కాస్త దూరంగా ఉన్నా మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు ప్రచారంలో దుమ్మురేపారు. తాజాగా కేసీఆర్ కూడా రంగంలోకి దిగారు. హుస్నాబాద్ నుంచి సమరశంఖం పూరించారు.

### గ్యారెంటీ స్కీంలపై కాంగ్రెస్ ఆశలు..

ప్రతిపక్ష పార్టీలు అయిన కాంగ్రెస్, బీజేపీ ఇంకా అభ్యర్థుల కసరత్తులోనే ఉన్నాయి. మరోవైపు కాంగ్రెస్ ఇప్పటికే గ్యారెంటీ స్కీంలు ప్రకటించింది. ఆ గ్యారెంటీ స్కీములపైనే ఆశలు పెట్టుకుంది. అయితే సీఎం కేసీఆర్ దీనికి కూడా కౌంటర్ ఇచ్చారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్న అందరికీ బీమా వర్తింపజేయనున్నట్లు ప్రకటించారు. దీంతో 93 లక్షల మందికి లబ్ధి కలుగుతుందని ప్రకటించారు. ఇదే సమయంలో పెన్షనర్లు, రైతులనే కేసీఆర్ ఎక్కువగా నమ్ముకున్నారు. దీంతో ఈసారి మేనిఫెస్టోలో పెన్షనర్లు, మహిళలు, రైతులకే ప్రాధాన్యం ఇచ్చారు. అయితే రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి అంశాన్ని విస్మరించారు.

### యువతే కీలకం

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో యువత ఎక్కువగా ప్రభావం చూపనున్నారు. తాజా ఓటరు జాబితా ప్రకారం ఏడు లక్షల మంది తొలిసారి ఓటు నమోదు చేసుకోగాం 35 ఏళ్లలోపు ఓటర్లు 30 శాతం కంటే ఎక్కువ మంది ఉన్నారు. దీంతో అన్ని పార్టీలు, అభ్యర్థులు యువతపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు. యువతను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణలోని 3.14 కోట్ల మంది ఓటర్లలో దాదాపు ఏడు లక్షల మంది 18 నుంచి 19 ఏళ్ల మధ్య వారే. అలాగే, 75 లక్షల మంది ఓటర్లు 19 నుంచి 35 ఏళ్ల మధ్య వారే ఉన్నారు. యువత నిరుద్యోగులు, ఉద్యోగుల ఓట్లు ఎలాగూ బీఆర్ఎస్‌కు పడవని కేసీఆర్ డిసైడ్ అయ్యారు. కానీ ఈసారి ఎన్నికలను యువత, నిరుద్యోగులు, ఉద్యోగులే ప్రభావితం చేస్తారన్న విశ్లేషణలు వస్తున్నాయి.

## మోడీకి మణిపూర్ కంటే ఇజ్రాయెల్‌పై ఆసక్తి ఎందుకో.?

ప్రస్తావిస్తూ వ్యాఖ్యానించారు. ప్రజలు హత్యకు గురయ్యారని,మహిళలు వేధింపులకు గురయ్యారని, పసికందులను చంపారని, కానీ ప్రధానికి అక్కడ పర్యటించడం ముఖ్యం కాదని రాహుల్ ఎద్దేవా చేశారు.

## ప్రాణం పోయిన సరే అది జరగనివ్వను

రాజేశ్వర్ రెడ్డికే ఇచ్చారు. ఇందులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కూడా మద్దతు తెలపినట్టు వివరించారు. కాగా ఈ సభలో ఇటీవలే కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన పొన్నాల లక్ష్మయ్యను కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ప్రసంగించిన కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి విషయంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి కీలక పాత్ర పోషించారని అలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉంటే ఎంతో అభివృద్ధి జరుగుతుందని కేసీఆర్ చెప్పుకొచ్చారు. తెలంగాణ ఏర్పాటు కాకముందు కొన్ని జిల్లాలకు వెళ్తే తనకు ఏడుపు వచ్చేదని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. ఉద్యమ సమయంలో బచ్చన్నపేటకు వెళ్తే ఊరిలో ఒక్క యువకుడు కనిపించలేదని.. అందరూ పొట్ట చేత పట్టుకుని వలస వెళ్లారని తెలిసి గుండె తరుక్కుపోయిందన్నారు. జనగామ పరిస్థితులు కూడా దారుణంగా ఉండేవన్నారు కేసీఆర్. అప్పటి పరిస్థితి చూసి కన్నీళ్లు పెట్టుకున్నానన్నారు. ఇప్పుడు బచ్చన్నపేటలో 365 రోజులు నీళ్లు ఉంటున్నాయన్నారు. కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలో ఎన్నో అంశాలు పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు. ఎంతో మేథోమథనం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించాన్నారు.ఈరోజు తెలంగాణ నుంచి 2 నెలల పాటు వేల సంఖ్యలో లారీల్లో ధాన్యాన్ని తరలిస్తున్నట్టు కేసీఆర్ చెప్పుకొచ్చారు. రైతులకు తమ భూమిపై పూర్తి హక్కులు ఉండాలని ధరణి పోర్టల్ తెచ్చామని వివరించారు. రైతుల కష్టాలు తనకు తెలుసు కాబట్టే రెవెన్యూ అధికారుల అధికారాలను రైతు చేతిలో పెట్టినట్టు పేర్కొన్నారు. రైతు వేలిముద్ర లేకుండా భూమి జోలికి ఎవరూ పోలేరని కేసీఆర్ స్పష్టం చేశారు. అయితే ఎన్నికలు రాగానే కొంత మంది నోటికి ఎంత వస్తే అంత మాట్లాడి వెళ్లిపోతారని అలాంటి వాళ్ల మాటలు నమ్మొద్దని కేసీఆర్ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నేతలు ధరణీని తీసేయ్యాలని డిమాండ్ చేస్తున్నారని.. తన ప్రాణం పోయిన ధరణి తీసేయ్యనివ్వనని కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తారట అని చెప్పిన కేసీఆర్ ధరణిని కాదు కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో పడేయాలని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ వీఆర్వోలు వస్తారని చెప్పుకొచ్చారు. ఎన్నికలు రాగానే ఆగమాగం కావొద్దని మంచి చెడు ఆలోచించి ఓటేయాలని కేసీఆర్ సూచించారు.

## ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి ఖాయం

రాష్ట్రాన్ని ఇచ్చిందని, వారి వైఫల్యం వల్ల రెండు తెలుగు రాష్ట్రాల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయీ హయాంలో బీజేపీ ఏర్పాటుచేసిన మూడు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు. కేసీఆర్ పాలనలో అవినీతి పెరిగిందని తెలంగాణలో కేవలం సీఎం కుటుంబం మాత్రమే లాభపడిందని, ప్రజలు నష్టపోయారన్నారు. కేసీఆర్ అధికారం లేకపోతే ఉండలేరని, అందుకే అబద్ధాలు ప్రచారాలు చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను ఈ సందర్భంగా రాజ్‌నాథ్ అభినందించారు. హుజురాబాద్ ఉపఎన్నికలో కేసీఆర్ స్వయంగా ప్రచారం చేపట్టినా విచ్చలవిడిగా డబ్బు ఖర్చుపెట్టినా రాజేందర్‌ను ఓడించలేకపోయారని అన్నారు. యువతకు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయారని ఈ సభా వేదికగా సీఎం కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నానని అన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్న కేసీఆర్ హామీ ఏమైందని ప్రశ్నించారు. పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించలేని కేసీఆర్ ప్రభుత్వం యువతకు సమాధానం చెప్పాలన్నారు. కేవలం బీజేపీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతుందని.. బీఆర్ఎస్ మాత్రం కుటుంబ పాలనకే ప్రాధాన్యమిస్తుందని అన్నారు. రాణి రుద్రమదేవి, కుమురంభీమ్ లాంటి ఎంతో మంది వీరులను కన్న పుణ్యభూమి తెలంగాణ అని రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. తెలంగాణలో తమకు అధికారం ఇవ్వాలని ఒక్కసారి ఛాన్స్ ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మళ్లీ తెరపైకి అమరావతి అసైన్డ్ భూముల కేసు

అమరావతి (ప్రశ్న న్యూస్) మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఇప్పటికే స్కిల్, ఫైబర్ నెట్, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, అంగళ్లు కేసులు వెంటాడుతున్నా సంగతి తెలిసిందే. తాజాగా మరో కేసు కూడా తెరపైకి వచ్చింది అమరావతి అసైన్డ్ భూముల వ్యవహారంపై సీఐడీ ఫోకస్ పెట్టింది ఈ మేరకు ఏపీ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసింది. ఈ పిటిషన్లపై విచారణను హైకోర్టు నవంబర్ 1కి వాయిదా వేసింది. అసైన్డ్ భూముల కేసులో చంద్రబాబు, నారాయణ క్వాష్ పిటిషన్లు దాఖలు చేయగా కోర్టు విచారణ జరిపి తీర్పును రిజర్వ్ చేసింది. అయితే ఈ కేసులపై విచారణ రీ ఓపెన్ చేయాలని సీఐడీ పిటిషన్లలో కోరింది. అయితే అభ్యంతరాలపై కౌంటర్ దాఖలు చేస్తామని ఏపీ హైకోర్టుకు చంద్రబాబు, నారాయణ లాయర్లు తెలిపారు. దీంతో కోర్టు విచారణను నవంబర్ 1కి వాయిదా వేసింది. అమరావతిలో అసైన్డ్ భూముల కుంభకోణం జరిగింది అంటూ మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు 2021 మార్చి 12న సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ మంత్రి నారాయణలపై అభియోగాలు నమోదయ్యాయి. అయితే ఈ కేసు విచారణపై 2021 మార్చి 19న హై కోర్టు స్టే ఇచ్చింది.. అలాగే ఈ కేసును కొట్టేయాలంటూ నారాయణ సైతం క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు ఆ పిటిషన్ మీద విచారణ పూర్తవగా అక్టోబర్ 16 తేదీకి తీర్పును వాయిదా పడింది. ఈ క్రమంలోనే అసైన్డ్ భూముల కేసును రీ ఓపెన్ చేయాలని సీఐడీ కోర్టును ఆశ్రయించింది. సోమవారం తీర్పు రానున్న సమయంలో సీఐడీ పిటిషన్‌లు దాఖలు చేయడం ఆసక్తికరంగా మారింది.

## భారీగా బంగారం, వెండి పట్టివేత

బంగారం తరలిస్తే సీజ్ చేస్తున్నారు. సోమవారం హైదరాబాద్ గాంధీనగర్ పరిధిలోని కవాడీగూడలో నిర్వహించిన తనిఖీల్లో రూ.2.09 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. డబ్బు తరలిస్తోన్న ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరోవైపు వనస్థలిపురంలో ఎల్బీ నగర్ ఎస్ఓటీ పోలీసులు కారులో తరలిస్తోన్న రూ.29.40 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలు చూపకపోవడంతో నగదు సీజ్ చేసినట్లు తెలిపారు.

### మియాపూర్ లో 27 కేజీల బంగారం, 15 కేజీల వెండి

మరోవైపు, మియాపూర్ వద్ద కూడా భారీగా బంగారం, వెండి పట్టుబడింది. 27 కిలోల బంగారం, 15 కిలోల వెండిన స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

సరైన పత్రాలు లేకుండా వీటిని తరలిస్తోన్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా మరో వాహనంలో రూ.14 లక్షల నగదును సైతం సీజ్ చేసినట్లు చెప్పారు.

### మాదాపూర్ లోనూ

సైబరాబాద్ పరిధిలోని మాదాపూర్ లోనూ పోలీసులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. అయ్యప్ప సొసైటీలో వాహనాలు తనిఖీ చేస్తుండగా, రూ.32 లక్షల నగదు పట్టుబడింది. అలాగే, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో మరో రూ.10 లక్షల డబ్బును సీజ్ చేశారు.

### 148 చెక్ పోస్టులు ఏర్పాటు

ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. సరైన పత్రాలు లేకుండా బంగారం, వెండి, డబ్బు తరలిస్తే కఠిన చర్యలు చేపడుతున్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా పటిష్టం చేశారు.

తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 148 చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఇతర శాఖల సమన్వయంతో భారీగా అక్రమ నగదు పట్టుబడుతోంది. పోలీస్, రవాణా శాఖ, కమర్షియల్ ట్యాక్స్, ఎక్సైజ్ వంటి శాఖల సోదాల ద్వారా డబ్బు, బంగారం, మద్యం, ఇతర సామాగ్రి పట్టుబడుతున్నాయి.

### ఇప్పటివరకూ

నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్ల దగ్గర ఇటీవల పోలీసుల తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడింది. హైదరాబాద్ నుంచి చెన్నైకు కారులో తరలిస్తోన్న రూ.3 కోట్లను సీజ్ చేశారు. ఇది హవాలా సొమ్ముగా గుర్తించారు.

అలాగే కొండమల్లేపల్లి పీఎస్ వద్ద చెక్ పాయింట్ లో సరైన పత్రాలు లేకుండా తరలిస్తోన్న రూ.1.50 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో రూ.5 కోట్లకు పైగా నగదు పట్టుబడినట్లు సమాచారం.

ఎన్నికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. డబ్బు, బంగారాన్ని సరైన పత్రాలు లేకుండా తీసుకెళ్లకూడాదని స్పష్టం చేశారు. రూ.50 వేలకు మించి నగదు ఉంటే కచ్చితంగా సంబంధిత పత్రాలు ఉండాల్సిందేనని పేర్కొన్నారు.

## హస్తమా.?భస్మాసురహస్తమా.?

పెనుముప్పుగా మారే అవకాశం ఉంది. కాగా దీనంతటికీ కారణం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డినే కారణమని అందరూ చెప్తున్న మాట.ఎన్నికలకు కసరత్తు షురూ చేసినప్పటి నుంచి ఎప్పుడో ఓ సారి వినబడుతున్న మాటే ఇప్పుడు మరింత గట్టిగా అందరి నోటా వినిపించటం గమనార్హం. అదే రేవంత్ రెడ్డి టికెట్లు అమ్ముకున్నారు అని టీపీసీసీగా పగ్గాలు చేపట్టిన నాటి నుంచే రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలు అనుమానం, అసంతృప్తి, అక్కస్సు వెల్లగక్కుతూనే ఉన్నారు. కాగా ఎన్నికల కసరత్తు షురూ చేసినప్పటి నుంచి అప్పుడు ఓటుకు నోటు ఇప్పుడు నోటుకు సీటు అనే పద్ధతి పాటిస్తున్నారంటూ ప్రత్యర్థి పార్టీలే కాదు సొంత పార్టీ నేతలు కూడా బహిరంగంగా ఆరోపణలు చేయటం గమనార్హం. కాగా ఇప్పటివరకు వాళ్లంతా రెబల్స్ అనో రేవంత్ అంటే పడని వాళ్లో అనుకున్నారు. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డికి ప్రధాన అనుచరులు కూడా అదే మాట అంటుండటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

### అనుచరులే కీలక ఆరోపణలు

రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు సోమ శేఖర్ రెడ్డి కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని నమ్ముకొని మోసపోయానంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ బాధితులు 300 మంది ఉన్నారన్నారు. తమతో వందల కోట్లు ఖర్చు చేపించిండన్నారు. ఇన్ని రోజులు రేవంత్ కోసం పని చేసిన తాను రేపటి నుంచి రేవంత్‌కు వ్యతిరేకంగా పని చేస్తానని చెప్పుకొచ్చారు. ఆయనే కాదు ఉప్పల్ నుంచి టికెట్ ఆశించి భంగపడిన రాగిడి లక్ష్మారెడ్డి తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. టికెట్లు అమ్ముకొని కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డి భ్రష్టు పట్టిస్తున్నారంటూ కీలక ఆరోపణలు చేశారు. టికెట్ కావాలంటే డబ్బులు డిమాండ్ చేశారని తాను ఇవ్వకపోవటంతో తనను పక్కన పెట్టేశారని లక్ష్మారెడ్డి కన్నీటిపర్యంతమయ్యారు. తన ఉసురు రేవంత్ రెడ్డికి తప్పక తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. రేవంత్ రెడ్డి తమతో కోట్లు ఖర్చు చేయించారని ఆరోపించారు లక్ష్మారెడ్డి.

### ఒక్కసారిగా ఆగ్రహ జ్వాలలు

ఇదిలా ఉంటే గద్వాల టికెట్‌ను రేవంత్ రెడ్డి 65 సీట్లను రూ.600 కోట్లకు అమ్ముకున్నారని టీపీసీసీ కార్యదర్శి కురువ విజయ్ కుమార్ ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడిన వారికి కాకుండా కొత్తగా వచ్చిన వారికే టికెట్లు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రేవంత్‌ను టీపీసీసీ అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని ప్రకటించిన తొలి జాబితాను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. ఇలా ఒకరిద్దరు కాదు రాష్ట్రవ్యాప్తంగా చాలా మంది హస్తం నేతలు రేవంత్ మీద ఆగ్రహంతో ఉన్నారు. రేవంత్ దిష్టి బొమ్మలు కాల్చేస్తూ ఆయన ఫొటోలను చెప్పులతో కొడుతూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### రేవంత్ రియాక్షన్

ఇదిలా ఉంటే రేవంత్ రెడ్డి మాత్రం వేరేలా స్పందిస్తున్నారు. వాళ్ల కోపంలో అర్థం ఉందని ఇన్నాళు పార్టీ కోసం కష్టపడిన వారికి టికెట్ రాకపోవటం బాధకలిగిస్తుందని వాటన్నింటినీ తట్టుకునే పని చేయాల్సిన బాధ్యత తనపై ఉందని చెప్పుకొచ్చారు. వారి బాధను, బాషను తాను అంగీకరిస్తానన్నారు. పార్టీ కోసం కొన్ని సార్లు ఇలాంటి పరిణామాలు తప్పవన్నారు. అయితే టికెట్లు రానంత మాత్రాన బాధపడాల్సిన పని లేదని ప్రభుత్వం వచ్చాక అర్హతను బట్టి సముచిత స్థానాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

### పార్టీలో అసలు ఏం జరుగుతోంది

అయితే ఓవైపు కాంగ్రెస్ నేతల అసమ్మతి సెగలు పెద్ద ఎత్తున వెలువడుతుంటే రేవంత్ రెడ్డి మాత్రం నిర్లక్ష్యంగా సమాధానం చెప్తున్నారంటూ మరింత ఆగ్రహం వ్యక్తమవుతోంది. కాగా ఈ పరిణామాలతో బీఆర్ఎస్, బీజేపీలకు ఓ ఆయుధం దొరికినట్టయింది. అయితే.. రేవంత్ రెడ్డి నిజంగానే టికెట్లు అమ్ముకున్నారా అంటే దానికి వాళ్ల కన్నీళ్లే సమాధానమని చెప్తున్నారు ప్రత్యర్థి పార్టీల నేతలు. ఇదే కాకుండా సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య పార్టీని వీడటం కీలక ఆరోపణలు చేయటం అంతేకాక సీనియర్ నేతల పేర్లు మొదటి జాబితాలో లేకపోవటం, మధుయాష్కీలాంటి నేతలు పలువురు కీలక లీడర్లతో రహస్యంగా భేటీలు కావటం వంటి సమీకరణాలు చూస్తుంటే అసలు కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతుందన్న ప్రశ్న ప్రతి ఒక్కరిలో ఉత్పన్నమవుతోంది.

### ఒకవేళ అధికారంలోకి వస్తే

2018తో పోలిస్తే తెలంగాణలో కాంగ్రెస్ ఇప్పుడు కాస్త బలపడిందని సర్వేలు చెప్తుంటే ఇప్పుడు ఈ పరిస్థితులతో సెల్ఫ్ వేసుకుంటున్నట్టుగా ఉందని విశ్లేషకులు చెప్తున్నారు. అయితే సునీల్ కనుగోలు ఇచ్చిన సర్వే ప్రకారమే టికెట్లు కేటాయిస్తున్నా అసంతృప్తి సెగలు వస్తుండటం గమనార్హం. ఒకవేళ ఈసారి చచ్చీచెడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా సీఎంగా రేవంత్ రెడ్డి కాకుండా ఆయనకు వ్యతిరేకంగా ఓ వర్గం ఏర్పడే అవకాశం కూడా ఉందని అంచనా వేస్తున్నారు విశ్లేషకులు.

## ఆ పసిప్రాణాన్ని తీయలేం

ఓ మహిళ తన 26 నెలల గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఇప్పటికే పలు మార్లు విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో సోమవారం సుప్రీంకోర్టు తుది నిర్ణయాన్ని వెల్లడించింది. ఇప్పటికే గర్భం వయసు 24 వారాలు దాటాయని ఇప్పుడు ఆ గుండె చప్పుడును ఆపలేమని స్పష్టం చేసింది. ఎయిమ్స్ వైద్యుల నివేదిక ఆధారంగా గర్భ విచ్ఛిత్తికి అంగీకరించడం లేదని పేర్కొంటూ సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది. ఛీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ తీర్పు వెలువరిస్తూ తల్లి గర్భంలో పెరుగుతున్న పసి గుండెను ఆపేందుకు కోర్టు సుముఖంగా లేదన్నారు. గర్భిణికి ఇప్పటికే 26 వారాల, 5 రోజులు పూర్తయ్యాయియని, ప్రస్తుతం తల్లికి ఎటువంటి ముప్పులేదన్నారు. ఈ కేసు గర్భస్థ శిశువు అసాధారణతకు సంబంధించి కేసు కూడా కాదని పేర్కొంది. విచ్ఛిత్తికి అనుమతిస్తే మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్టులోని సెక్షన్ 3, సెక్షన్ 5 ఉల్లంఘనే అవుతుందని పేర్కొన్నారు. మహిళ ఎయిమ్స్‌లో చికిత్స తీసుకుంటున్నారని.. ఆ ఖర్చుని ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. శిశువు పుట్టిన తర్వాత స్వయంగా పెంచుకోవడమా లేదా దత్తత ఇచ్చే అంశంపై తల్లిదండ్రులు నిర్ణయం తీసుకోవచ్చని అన్నారు.

### అసలేం జరిగిందంటే

26 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు అనుమతివ్వాలని ఓ మహిళ సుప్రీంకోర్టుని ఆశ్రయించింది. ఇప్పటికే ఇద్దరు పిల్లలున్నారని, శారీరకంగా మానసికంగా మూడో ప్రసవానికి సిద్ధంగా లేనని చెప్పింది. అయితే ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులు అందుకు అభ్యంతరం తెలిపారు. ఈ సమయంలో అబార్షన్ చేస్తే ప్రాణాలకే ప్రమాదమని హెచ్చరించారు. గర్భంలోని శిశువు పూర్తి ఆరోగ్యంగా జన్మించే అవకాశాలున్నాయని స్పష్టం చేశారు. ఈ అభిప్రాయాన్ని గౌరవించాలని సుప్రీంకోర్టులో అదనపు సొలిసిటర్ జనరల్ విన్నవించారు. అంతకు ముందు జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ బీవీ నాగరత్నతో కూడిన ధర్మాసనం అబార్షన్‌కి అనుమతినిచ్చారు. మహిళల నిర్ణయాన్ని గౌరవించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. అయితే తల్లీ బిడ్డల ప్రాణాలకు సంబంధించిన విషయం కాబట్టి మరోసారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని అదనపు సొలిసిటర్ జనరల్ విజ్ఞప్తి చేశారు. అంతే కాదు. ఈ సమయంలో అబార్షన్ చేస్తే అది భ్రూణహత్య కిందకే వస్తుందని వాదించారు. ఈ వాదనలు విన్న చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం గతంలో ఇచ్చిన తీర్పుతో విభేదించింది. ఇప్పటికిప్పుడు అబార్షన్ ప్రక్రియను ఆపేయాలని ఢిల్లీ ఎయిమ్స్ వైద్యులను ఆదేశించింది. ఒకవేళ మరోసారి ఇదే పిటిషన్‌తో వస్తే గతంలో ఇందుకు ఆమోదం తెలిపిన ధర్మాసనానికే ఆ పిటిషన్‌ని బదిలీ చేస్తామని వెల్లడించింది.

### అంతకు ముందు ఏం చెప్పారంటే

వైద్య నివేదికల ప్రకారం, లాక్టేషనల్ అమెనోరియా సమయంలో, గర్భం సాధారణంగా జరగదు. కానీ పిటిషన్ వేసిన మహిళ గర్భం దాల్చింది. ఈ నేపథ్యంలో మూడో బిడ్డను పెంచే పరిస్థితి లేదని, గర్భవిచ్ఛిత్తి అనుమతి ఇవ్వాలని కోరింది. పిటిషనర్ వాదనలను కోర్టు గుర్తించి, తదనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసింది. న్యాయస్థానం స్త్రీకి తన శరీరంపై ఉన్న హక్కును గుర్తిస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అసమంజసమైన గర్భం ఒక బిడ్డను ప్రపంచంలోకి తీసుకువస్తే ఆ పసికందును పోషించే బాధ్యతలో ఎక్కువ భాగం పిటిషనర్ మీద పడుతుందని పేర్కొంది. ఆ తర్వాత, మహిళ ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయడానికి మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)కి సూచించింది.

## ఈ నెల19 నుండి నియోజకవర్గంలో పాదయాత్ర

**హైదరాబాద్** ఈనెల 19 నుంచి సనత్ నగర్ నియోజకవర్గంలో పాదయాత్ర ప్రారంభిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. సోమవారం నాడు జలవిహార్ లో మంత్రి తలసాని అధ్యక్షతన సనత్ నగర్ నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.మంత్రి మాట్లాడుతూ 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధి ని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేసినం. విజయం మనదే.... మనకు ఎవరు పోటీ కాదని అన్నారు.



## 'నేను చేస్తున్న వీడియోలు ఎవరినీ ఉద్దేశించినవి కావు

### – పెళ్లి తర్వాత బాలీవుడ్ బ్యూటీ సోనమ్ కాస్త స్లో

పెళ్లి తర్వాత హీరోయిన్గా కాస్త స్లో అయ్యారు బాలీవుడ్ బ్యూటీ సోనమ్ కపూర్ ఒండేళ్ల గ్యాప్ తర్వాత ఆమె 'బ్లైండ్' అనే సినిమాలో నటించింది. ఆ చిత్రం ఈ ఏడాది జూలైలో విడుదలైంది. అప్పుడప్పుడు తనపై విమర్శలు వస్తుంటాయి. వాటిపై ధీటుగా స్పందిస్తుంటారు సోనమ్. తాజాగా ఆమె ఓ యూట్యూబర్కు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. తన కుటుంబం గురించి హాస్యాస్పదమైన వ్యాఖ్యలు చేసినందుకు ఓ యూట్యూబర్కు ఆమె నోటీసులు పంపారు. సోనమ్ కపూర్ ఆమె భర్త ఆనంద్ అహూజా కాస్ట్యూమ్స్ బ్రాండ్ల గురించి రాగిణి అనే యూట్యూబర్ ఓ వీడియో చేశారు. అందులో ఆ దంపతుల గురించి ఆమె కామెడీగా మాట్లాడారు. ఇది సోనమ్ దాకా చేరడంతో వెంటనే సదరు యూట్యూబర్కు లీగల్ నోటీసులు పంపారు. ఈ మొత్తం విషయంపై యూట్యూబర్ వివరణ ఇచ్చింది. "నా వీడియో కింద ఎప్పుడూ ఒక నోట్ ఉంటుంది. 'నేను చేస్తున్న వీడియోలు ఎవరినీ ఉద్దేశించినవి కావు. నాకు ఎవరిపై ద్వేషం ఉండదు. ఇది కేవలం వినోదం కోసం మాత్రమే' అని ఆ నోట్లో ఉంటుంది" అని రాగిణి అన్నారు. సోనమ్ పంపిన లీగల్ నోటీసును కూడా ఆమె తన ఇన్స్టాలో పోస్ట్ చేశారు. ఈ వ్యవహారంపై నెటిజన్లు సోనమ్ కపూర్ను ట్రోల్ చేస్తున్నారు. 'కేవలం 7 వేల మంది సబ్స్క్రైబర్లు ఉన్న యూట్యూబర్ వినోదం కోసం వీడియో చే?స ఇలా చేస్తారా? ఎంటర్టైనమెంట్ రంగంలో ఇలాంటివి కామన. దీనిని సీరియస్గా తీసుకోవడం కరెక్ట్ కాదు' అంటూ విమర్శిస్తున్నారు. మరో నెటిజన 'పెద్ద షోల్లో ఎలాంటి కామెంట్స్ చేసినా నవ్వుతారు. ఇలాంటి వాళ్లకు మాత్రం నోటీసులు పంపుతారా' అని ప్రశ్నిస్తున్నారు. ఈ ఇష్యూ తర్వాత రాగిణి ఛానల్ ఉన్న 7 వేల మంది సబ్ స్క్రిప్షన్ ఒక్కసారిగా 37 వేలకు పెరిగింది.

## 'సైంధవ్' ఎప్పటికీ గుర్తుండి పోతుంది



వెంకటేష్ నటించిన 'సైంధవ్' టీజర్ ఈరోజు విడుదలైంది. దీనికి శైలేష్ కొలను దర్శకుడు, వెంకట్ బోయినపల్లి నిర్మాత. ఇది వెంకటేష్ కి 75వ సినిమా. అందుకనే ఈ సినిమా ఒక ప్రతిష్టాత్మకంగా నిర్మించారు అని అర్థం అవుతోంది. ఇందులో వెంకటేష్ తో పాటు, శ్రద్ధా శ్రీనాథ్, ఆర్య, నవాజుద్దీన్ సిద్ధిఖీ, రుహానీ శర్మ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈరోజు విడుదలైన టీజర్ చాలా ఆసక్తికరంగా వుంది. ఈ టీజర్ లో ఈ సినిమా కథని కొంత వరకు చెప్పగలిగారు అని తెలుస్తోంది. నవాజుద్దీన్ సిద్ధిఖీ మాదక ద్రవ్యాలు సరఫరా చేయడమే కాకుండా, చిన్న పిల్లలకి శిక్షణ ఇచ్చి వాళ్ళని సంఘ వ్యతిరేక శక్తులుగా కూడా తయారు చేస్తూ ఉంటాడు. ఆలా చేస్తున్న ఈ ముఠాని అడ్డుకునేందుకు వెంకటేష్ రంగంలోకి దిగుతాడు అని అర్థం అవుతోంది. అంతే కాకుండా ఈ సినిమా నేపథ్యం చిన్న పిల్లలతో కూడి ఉండటం, వెంకటేష్ కుమార్తె కూడా ఉండటం, ఇందులో భావోద్వేగాలకు కూడా చాలా ప్రాముఖ్యం ఇచ్చినట్టుగా తెలుస్తోంది. ఈ టీజర్ లాంచ్ ఈవెంట్ లో వెంకటేష్ మాట్లాడుతూ చాలా కాలం తరువాత తను ఒక సినిమాతో వస్తున్నాను అని, ఇది ఒక మంచి సినిమా అని చెప్పాడు. దర్శకుడు శైలేష్ కథ చెప్పగానే, ఇది కొంచెం వైవిధ్యం తో ఉండటం వలన, వెంటనే ఒకే చెప్పేసాను అని చెప్పారు వెంకటేష్. తన సినిమాలు 'చంటి', 'కలిసుందాం రా', 'లక్ష్మి' అవన్నీ సంక్రాంతి పండగకి విడుదలయ్యి పెద్ద విజయం సాధించాయని, ఇప్పుడు మళ్ళీ 'సైంధవ్' తో సంక్రాంతికి వస్తున్నాను అని చెప్పారు. అలాగే తన మొదటి సినిమా నుండి ఇప్పుడు 75వ సినిమా వరకు ఆదరిస్తున్న తన అభిమానులకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ సినిమా చాలా బాగుంటుంది అని, పండగకి అందరూ ఈ సినిమా చూసి ఎంజాయ్ చేస్తారు అని, చాలా సంవత్సరాల తరువాత ఒక యాక్షన్, భావోద్వేగాలు కల సినిమా చేస్తున్నాను అని, ఇది అందరికీ నచుతుంది అని అనుకుంటున్నాను అని చెప్పారు వెంకటేష్. ఈ సినిమా ముందుగా డిసెంబర్ 22న విడుదల చెయ్యాలని అనుకున్నారు, కానీ ఆ సమయంలో ప్రభాస్ నటించిన 'సలార్' వస్తుండటంతో ఈ సినిమాని సంక్రాంతికి అంటే జనవరి 13 న విడుదల చేస్తున్నారు.

## నాకు అంతగా సెలక్షన్ రాదు

### – ఇంకా చెప్పాలంటే, నా బట్టలు కూడా నమ్రతనే షాపింగ్ చేస్తుంది

మహేష్ బాబు, అతని భార్య నమ్రత ఇద్దరూ ఎప్పుడైనా ఒకేసారి మీడియా ముందుకు రావటం మొదటి సారిగా ఈరోజు జరిగింది. జూబిలీ హిల్స్ లోని తమ స్నేహితుల డిజైనర్ షాప్ ఓపెన్ చెయ్యడానికి ఇద్దరూ కలిసి రావటం ఇదే మొదటి సారి. ఆ విషయం స్వయంగా మహేష్ బాబు చెప్పారు. నేను ఈరోజు మహేష్ ని కూడా రమ్మని చెప్పి అతన్ని కూడా ఇలా ఈ ఫంక్షన్ కి ఈరోజు తీసుకు వచ్చాను అని చెప్పారు నమ్రత. ఈ సంర్భంగా మాట్లాడుతూ నమ్రత కి ఎప్పుడైనా మీరు ఏమైనా బట్టలు కొన్నారా అంటే, మహేష్ బాబు ఏమని సమాధానం ఇస్తారో అందరూ ఆతృతగా ఎదురు చూస్తుంటే, అతను షాకింగ్ సమాధానం ఇచ్చారు. "లేదు, నేను ఎప్పుడూ కొనలేదు. ఎందుకంటే నాకు అంతగా సెలక్షన్ రాదు. ఇంకా చెప్పాలంటే, నా బట్టలు కూడా నమ్రత నే షాపింగ్ చేస్తుంది. నేను చెయ్యను అన్నీ తనే చూస్తుంది," అని చెప్పారు మహేష్ బాబు. అయితే ఇదేమి తన బ్రాండింగ్ లో పార్టు కాదని, కేవలం స్నేహితుల కోసం ఈ షాపు ఓపెనింగ్ కి వచ్చామని చెప్పారు. ఇక సినిమా విషయం చెప్పాలంటే మహేష్ బాబు 'గుంటూరు కారం' షూటింగ్ లో బిజీగా వున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా సంక్రాంతికి విడుదలవుతుంది. ఇందులో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయకులు, ప్రకాష్ రాజ, రమ్య కృష్ణ, రావు రమేష్, మురళి శర్మ, బ్రహ్మాజీ మున్నగు వారు నటిస్తున్నారు.





## అందానికే అసూయ పుట్టేలా...

### – మృణాళ్ సోయగం

ఇప్పుడు కుర్రకారు జపం చేస్తున్న పేరేదైనా ఉందా..? అంటే ఒక్క క్షణం ఆలోచించకుండా చెప్పే పేరు మృణాళ్ఠాకూర్. ఈ మరాఠీ ముద్దుగుమ్మ లవ్ సోనియా సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. 2022లో సీతారామం చిత్రంలో సీతామహాలక్ష్మి (ప్రిన్సెస్ నూర్ జహాన్) పాత్రకు ప్రాణం పోసి.. తెలుగులో కూడా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకుంది. ట్రెండీ డ్రెస్లోనైనా, చీరకట్టులోనైనా మృణాళ్ ఠాకూర్ సోయగానికి ఫిదా అవ్వాల్సిందే. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ వన్ ఆఫ్ ది లీడింగ్ బ్యూటీ తాజాగా బ్లాక్ ఔట్ఫిట్లో అదరగొట్టేసింది. మృణాళ్ తారక దిగొస్తుందా..? అన్నట్టుగా క్యారవాన్ నుంచి బ్లాక్ కాస్ట్యూమ్స్లో నడుచుకుంటూ వస్తున్న విజువల్స్ ఇప్పుడు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. మృణాళ్ ఠాకూర్ ప్రస్తుతం కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న హిందీ మూవీ. పరేశ్ రావల్, అభిమన్యు దస్సానీ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీ అక్టోబర్ 17న గ్రాండ్గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్లో భాగంగా ఇలా దర్శనమిచ్చింది మృణాళ్ ఠాకూర్.

## లియో సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ నేటి నుంచి



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ టైటిల్ రోల్లో నటిస్తున్న చిత్రం 'లియో'. త్రిష హీరోయిన్గా నటిస్తుండగా.. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉండగా.. లియో కోసం విజయ్ అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా అక్టోబర్ 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల కానుంది. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ఫస్ట్ లుక్తో పాటు, టీజర్, ట్రైలర్లకు ప్రేక్షకుల నుంచి వీర లెవల్లో రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో మేకర్స్ బ్యాక్ టు బ్యాక్ అప్డేట్లు ప్రకటిస్తూ సినిమాపై తిరుగులేని హైప్ క్రియేట్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు.ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్కు సంబంధించి బిగ్ అప్డేట్ను ప్రకటించింది. లియో సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ నేటి నుంచి బుక్ మై షోలో స్టార్ట్ అయ్యినట్లు చిత్రబృందం వెల్లడించింది. అక్టోబర్ 19న సినిమా విడుదల కానుండగా.. అడ్వాన్స్ బుకింగ్స్ రూపంలోనే పెద్ద మొత్తంలో కలెక్షన్లు వస్తాయని చిత్రబృందం ధీమాగా ఉంది.

# బరితెగిస్తున్న అక్రమ నిర్మాణాలు

- అంతస్థుల కొద్దీ వెలుస్తున్న బహుళ అంతస్థులు
- కాప్రా సర్కిల్ ఆగని అక్రమ నిర్మాణాలు
- చోద్యం చూస్తోన్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- అక్రమ నిర్మాణాలలో న్యాక్ ఇంజనీర్ల చేతివాటం



**కాప్రా (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలోని పలు డివిజన్ లలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. కాప్రా, ఎఎస్ రావునగర్, చర్లపల్లి , మీర్ పేటహెబ్బీకాలనీ డివిజన్ ల్లోని పలు ప్రాంతాల్లో చేపడుతున్న నిర్మాణాలకు తీసుకున్న అనుమతులకు ఏలాంటి పొంతన లేకుండా వెలుస్తోన్నాయి. స్టిల్ట్ ప్లస్ టూ నిర్మాణాలకు అనుమతులు తీసుకుని ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఆదనపు అంతస్తుల నిర్మాణాలు, సెట్ బ్యాక్ లు లేకుండా వెలుస్తున్న భవనాలతో పాటు , కమర్షియల్ గా మార్చి చేపడుతున్న నిర్మాణాల పట్ల ఏలాంటి నియంత్రణ లేకుండా పోతోంది. నిర్మాణదారులు టౌన్ ప్లానింగ్ అధికారులను మచ్చిగ చేసుకుని దర్జాగా ఆడ్డగోలు నిర్మాణాలు చేపడుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దీంతో మున్సిపల్ ఆదాయానికి బారీగా గండీపడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం ఏలాంటి చర్యలు తీసుకోవటం లేదు. పట్టణ ప్రణాళికాధిక విభాగం పనితీరుకు సర్కిల్ పరిధిలో వెలుస్తున్న నిర్మాణాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. పద్మశాలి టౌన్ షిప్ లో ఇష్టారాజ్యాంగ వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ కొరవడిందని ఇక్కడచక్రం తిప్పుతున్న చోట నేయకుడు ఆయన కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు. అంతస్తుకో రేటు మాట్లాడుకుని నిర్మాణాలు చేయించడంఆయన రూటే సపరేటు అని స్థానికులు ఆరోపిస్తున్నారు.పద్మశాలి టౌన్ షిప్ లో విచ్చల విడిగా నిర్మాణాలు కొనసాగుతున్న ఇటు వైపు టౌన్ ప్లానింగ్ అదికారులు కన్నెత్తి చూడకపోవటం పలు అనుమానాలకు తావిస్తోంది. సర్కిల్ పరిధిలో నిర్మిస్తోన్న అక్రమ నిర్మాణాల వ్యవహారంలో న్యాక్ ఇంజనీయర్లదే హావా కొనసాగుతోదనే ఆరొపనలున్నాయి. న్యాక్ ఇంజనీర్లు లంచాలు తీసుకొని సెటిల్మెంట్లు చేసుకుంటున్నారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు పూర్తి స్థాయిలో సిబ్బంది లేకపోవటం, అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేశామని అధికారులు చేతులు దులుపుకుంటున్నారు తప్ప





కూల్చివేతలు చేయడం లేదు. కాలనీలో నిబంధనలను ఉల్లంఘించి యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్న ఇటు వైపు అధికారులు కన్నెత్తి చూసిన దఖాలాలు లేవు. అధికారులు అక్రమమంటూ కూల్చివేసినా దర్జాగా గంటల వ్యవధిలోనే అదనపు అంతస్తుల నిర్మాణం పూర్తి చేసుకోన్న సంఘటనలున్నాయి. జీరో సెట్ బ్యాక్ లు ఆపై పెంట్ హౌస్ లతో బహుళ అంతస్థుల నిర్మాణాలు జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విచ్చల విడిగా కమర్షియల్ నిర్మాణాలు జారుతున్నా కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమాత్రం స్పందించడం లేదు. సర్కిల్ పరిధిలో బారీ సంఖ్యలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఇక్కడి నిర్మాణాలకు అనుమతులతోపాటు సెట్ బ్యాక్ లుండవు, ఆదనపు అంతస్తులు ఆపై పెంట్ హౌస్ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అక్రమ నిర్మాణాలు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్ జోనల్ కమిషనర్ ఉన్నత అధికారులు స్పందించి ఇక్కడి నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# టౌన్ ప్లానింగ్‌లో లంచాలదే రాజ్యం

- అక్రమ నిర్మాణాలే వాళ్లకు అధిక ఆదాయం
- జిహెచ్ఎంసిలో పాలన పూర్తిగా పడకేసిందా
- ఎన్నికల పేరుతో అధికారుల కాలక్షేపం అక్రమ నిర్మాణాల ప్రోత్సాహం
- 100 గజాలలో 6 అంతస్తుల అక్రమ నిర్మాణాలు
- అధికారులకు అక్రమ నిర్మాణదారులకు బ్రోకర్లుగా బీఆర్ఎస్ నేతలు

**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు ఎక్కువయ్యాయి. ప్రశ్నించే వారే లేకపోవడంతో ఇదే అదునుగా అక్రమ నిర్మాణ దారులు రెచ్చిపోతున్నారని స్థానికులు అంటున్నారు. పాత భవనాలపై కొత్తగా నిర్మాణాలు చేపట్టడానికి జీ హెచ్ ఎం సి టౌన్ ప్లానింగ్ అధికారులు ఎటువంటి అనుమతులు ఇవ్వరు.అనుమతులు ఎలా ఐనా ఇవ్వరు అని అక్రమ నిర్మాణ దారులు తమ పని తాము చేసుకుపోతున్నారు. సికింద్రాబాద్ సర్కిల్ లో ఇలాంటి నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కొత్త నిర్మాణాలు మాత్రమే కాకుండా పెంట్ హౌస్ నిర్మాణాలు , అదనపు అంతస్తులు స్టిల్ ప్లస్ 2 అనుమతులు తీసుకొని స్టిల్ ప్లేస్ లో నిర్మాణాలు చేపట్టడం లాంటివి ఎన్నో అక్రమ పద్దతిలో జరుగుతున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రతీ ఒక్కరిలో కలుగుతున్న ప్రశ్న. కేవలం తార్నాక, సీతాఫల్ మండి,మెట్టుగూడా, బౌద్ధ నగర్, అడ్డగుట్ట డివిజన్లలోనే 200 వరకు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి అంటే అక్రమ నిర్మాణ దారులు ఎంతలా రెచ్చిపోతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఉప్పర్ బస్తీలోని పక్కింటి నెంబర్ 12- 11- 93/1, 100 గజాల స్థలంలో 6 అంతస్తుల అక్రమ నిర్మాణం జరుగుతుంటే బీఆర్ఎస్ పార్టీ నాయకుల అండదండ ఉన్నాయని టౌన్ ప్లానింగ్ అధికారులు లంచాలు తీసుకొని నోటీసులు రెండు ఇచ్చి కూల్చివేతలు చేయకుండా లంచాలతో సర్దుకుపోతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## చైన్ మెన్ లా కనుసైగల్లో..

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలకు న్యాక్ ఇంజనీర్లు చైన్ మెన్లు పూర్తిగా సహకరిస్తున్నారని ముందుగానే అక్రమ నిర్మాణదారుల నుండి లక్షల్లో లంచాలు తీసుకొని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కనీసం ఇప్పటివరకు కొన్ని అక్రమ నిర్మాణాలకు ఒక్క నోటీసు మాత్రమే ఇచ్చి రెండో నోటీసు ఇవ్వకుండా లంచాలు తీసుకొని మౌనంగా ఉంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సెక్షన్ ఆఫీసర్, ఎసిపి రజిత కార్యాలయానికె పరిమితం కావడంతో క్షేత్రస్థాయిలో న్యాక్ ఇంజినీర్లది, చైన్ మెన్ లదే హవా నడుస్తుందని స్థానికులు మండిపడుతున్నారు. నోటీసులు కూడా ఇవ్వలేని దుస్థితిలో జిహెచ్ఎంసి పాలన సాగుతుందంటే సిగ్గుచేటని ఐఏఎస్ స్థాయి అధికారుల కను సైగల్లో జరుగుతున్న జిహెచ్ఎంసి పాలన ఇంత అవినీతిమయం కావడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనా జిహెచ్ఎంసి లో పాలన పడకేసింది అవినీతి రాజమేలుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.



# కాంగ్రెస్ పార్టీకి పని చేసిన నాయకులకు సీట్లు ఇవ్వలేదు

- రేవంత్ రెడ్డి సీట్లు అమ్ముకొని 600 కోట్లు గడించారు



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** 10 కోట్లు , 5 ఎకరాల భూమికి గద్వాల్ టికెట్ ను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అమ్ముకున్నాడంటూ గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ఆందోళనకు దిగిన టీపీసీసీ సెక్రెటరీ డాక్టర్ కురువ విజయ్ కుమార్ నాడు ఓటుకు నోటు , నేడు సీటుకు నోటు అంటూ నినాదాలు 65 సీట్లను 600 కోట్లకు అమ్ముకున్నారని ఆరోపణ తెలంగాణ ఉద్యకారులకు టికెట్లు ఇవ్వకుండా వివక్ష చూపుతున్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి కాకుండా పార్టీలోకి కొత్తగా వచ్చిన వారికే టికెట్లు కేటాయించారన్నారు. రేవంత్ రెడ్డి వల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోతోంది వెంటనే రేవంత్ రెడ్డి ను టీపీసీసీ అధ్యక్ష పదవి నుండి తొలగించాలని కాంగ్రెస్ హైకమాండ్ కు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి అక్రమాలపై ఈడీ , ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మొదటి లిస్ట్ ను ప్రక్షాళన చేయాలి రేవంత్ రెడ్డి అనుచరులు బెదిరింపులకు పాల్పడుతున్నారు పోలీసులు తనకు రక్షణ కల్పించాలన్నారు.

# నేను అలా చేయడం కేసీఆర్‌కు నచ్చలేదు!

## - హుజూరాబాద్‌లో ఈటల రాజేందర్

- 2007లోనే బీజేపీ తెలంగాణకు అనుకూలంగా తీర్మానం చేసిందన్న ఈటల
- తెలంగాణ ఇవ్వాలని సుష్మా స్వరాజ్, రాజ్ నాథ్ చెప్పారని గుర్తు చేసిన బీజేపీ ఎమ్మెల్యే
- కరోనా సమయంలో తాను అందరి భుజం తట్టానని వ్యాఖ్య
- సామాన్యుల గొంతుక అయ్యానన్న ఈటల రాజేందర్



**జమ్మికుంట (ప్రశ్న న్యూస్):** తెలంగాణకు అనుకూలంగా 2007లోనే బీజేపీ తీర్మానం చేసిందని, 2014లో తెలంగాణ బిల్లును ఆమోదింపజేసిన ఘనత తమ పార్టీదేనని బీజేపీ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. ఆ సమయంలో రాజ్ నాథ్ సింగ్ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నారన్నారు. సోమవారం జమ్మికుంటలో నిర్వహించిన బీజేపీ జనగర్జన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశాభివృద్ధికి చిన్న రాష్ట్రాల ఏర్పాటు సరైనదని తీర్మానం చేసింది జనసంఘ్ అన్నారు. తెలంగాణ ఏర్పాటు చేయాలని రాజ్ నాథ్ సింగ్, సుష్మా స్వరాజ్‌లు కోరినట్లు చెప్పారు. నాడు కమలాపురం ఓటర్లు ఏ రాజకీయ నేపథ్యం లేని తనను 25వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారని గుర్తు చేసుకున్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానన్నారు. తాను మంత్రినయ్యాక హాస్టల్‌కు సన్నబియ్యం ఇచ్చినట్లు చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఆసుపత్రుల్లో వసతులు పెంచానన్నారు. గత ఉప ఎన్నికల్లో హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో తనను ఓడించేందుకు కేసీఆర్ అనేక కుట్రలు చేశారన్నారు. కానీ ప్రజల గుండెల్లో స్థానం ఉన్న తనలాంటి వ్యక్తిని ఓడించగలరా? అన్నారు. బీఆర్ఎస్ అప్పుడు వందల కోట్లు ఖర్చు పెట్టినా తానే గెలిచానన్నారు. ఇప్పుడు ప్రజలకు ఏ పథకం కావాలన్నా బీఆర్ఎస్‌లోకి రమ్మని చెబుతున్నారని విమర్శించారు.

### కరోనా సమయంలో భుజం తట్టాను

తాను మందు ఇచ్చేస్థాయిలో లేకపోవచ్చు... సూదిచ్చేస్థాయిలో లేకపోవచ్చు... కానీ ధైర్యాన్ని ఇచ్చే స్థాయిలో ఉన్నానని కరోనా సమయంలో చెప్పానని, అన్నట్లుగానే గాంధీ ఆసుపత్రికి వెళ్లి మొట్టమొదటి కరోనా పేషెంట్ భుజం తట్టి ధైర్యం చెప్పానని గుర్తు చేశారు. కరోనా సమయంలో గ్రామాలకు గ్రామాలు ఏ ఊరికి ఆ ఊరివాళ్లు, ఏ ఇంటి వాళ్లు ఆ ఇంటికి కంప వేసుకున్నారని, అలాంటి సమయంలో గాంధీ ఆసుపత్రి, చెస్ట్ ఆసుపత్రికి తిరిగిన వ్యక్తిని తానే అన్నారు. 2015లో మున్సిపల్ కార్మికులు వేతనాలు పెంచమని సమ్మె చేస్తే నాడు కేసీఆర్ 1700 మంది కార్మికులను డిస్మిస్ చేసినట్లు చెప్పారు. పిచ్చుక మీద బ్రహ్మాస్త్రమా? అని ఆ రోజే తాను కేసీఆర్‌ను అడిగానని, వాళ్లు నోరులేని కార్మికులు అని, వాళ్లను డిస్మిస్ చేయవద్దని అడిగిన వ్యక్తిని తానే అన్నారు.తెలంగాణ ఉద్యంలో ఎక్కడ టెంట్ వేస్తే అక్కడ గొంతు ఎత్తిన బిడ్డ ఈ ఈటల అన్నారు. ఏ ఉద్యమం ద్వారా తెలంగాణలో చైతన్యం వచ్చిందో ఆ అడ్డా ఇందిరా పార్క్, ఇది ఉద్యమాల గడ్డ అని, అలాంటి ప్రాంతాన్ని కేసీఆర్ నిషేధించారన్నారు. తెలంగాణ ఆకలిని అయినా భరిస్తుంది కానీ, ఆత్మగౌరవాన్ని కోల్పోదని నాడే కేసీఆర్‌కు చెప్పానన్నారు. ఆర్టీసీ కార్మికులకు ధైర్యం ఇచ్చిన వ్యక్తిని తాను అన్నారు. వీఆర్ఏలకు తాను మద్దతివ్వడం కేసీఆర్‌కు నచ్చలేదన్నారు. మంత్రి పదవి కంటే ప్రజల కోసం పని చేసిన వ్యక్తిని అన్నారు. ఇలా ప్రతి దానిని తాను అడ్డుకున్నానని, అందుకే తాను ఏకుమేకవుతున్నానని కేసీఆర్ భావించి తనను బలి చేశాడన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588